రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 152 | శనివారం 12 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 152 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 12 SATURDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00

## లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు దేశం నివ్వెరపోయేలా ఉన్నాయి: పయ్యావుల



అమరావతి: ఏపీ లిక్కర్ స్కామ్ పై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణానికి సంబంధించి సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపించారు. యావత్ దేశం నివ్వెరపోయేలా లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఉదయ్ భాస్కర్ రెడ్డి దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టాడని... ఆయనపై కేసులు పెట్టి తీరతామని అన్నారు. బంగారుపాళ్యంలో జగన్ పర్యటన సందర్భంగా ట్రాక్టర్ ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని మండిపడ్డారు. ట్రాక్టర్ లాక్కొచ్చి చేసిన ట్రిక్స్ డ్రోన్ కెమెరాల్లో బయటప డ్డాయని తెలిపారు. వైసీపీలో అస్తిత్వం కోసం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతు న్నారని... వెటకారం తగ్గించుకోవా లని, ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలని హితవు పలికారు. జగన్ రోడ్డు మీదకు వస్తే తలకాయలు కానీ, మామిడికాయలు కానీ పగలాల్సిందేనని చెప్పారు.

## జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలి: సీఎం చంద్రబాబు

అమరావతి: జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. సమర్థమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు.జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ విని యోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారు లకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరి ంచారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పా టు కానున్న జీఎస్టీ ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమ వుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

**జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలి: సీఎం**

జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది.ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా



భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు."ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటుంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలి" అని సీఎం అన్నారు.

## మేం ప్రభుత్వ సంస్థల్ని స్థాపిస్తే.. భాజపా ప్రైవేటు పరం చేస్తోంది: ఖర్గే

భువనేశ్వర్: భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని మండిపడ్డారు. భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలన్నారు.ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై భాజపా మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా 160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే.. భాజపా ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు.




## ఆ ఫాస్టాగ్‌లు ఇక బ్లాక్‌లిస్ట్‌లోకి..! ఎన్‌హెచ్ కీలక నిర్ణయం




దిల్లీ: టోల్‌గేట్ల వద్ద సులభతర ప్రయాణం కోసం కొత్త టోల్‌పాస్ విధానాలను తీసుకొస్తోన్న కేంద్రం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. 'లూజ్ ఫాస్టాగ్ 'ల విషయంలో కఠిన చర్యలకు ఉపక్రమించింది.అలాంటి ఫాస్టాగ్ యూజర్లను ఇకపై బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చనుంది. ఈ మేరకు జాతీయ రహదారుల సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది.సాధారణంగా వాహనదారులు తమ ఫాస్టాగ్ లను వాహన విండ్‌షీల్డ్‌లపై అతికించాలి. అప్పుడు టోల్‌ప్లాజాల వద్ద ఉన్న స్కానర్లు వాటిని స్కాన్ చేసేందుకు వీలుంటుంది. కానీ, కొందరు ఉద్దేశపూర్వకంగా ఫాస్టాగ్‌లను అతికించట్లేదు. టోల్ గేట్లు వచ్చినప్పుడు పర్సులో నుంచి తీసి చూపిస్తున్నారు. ఇలాంటి వాటినే 'లూజ్ ఫాస్టాగ్'గా పిలుస్తారు. ఇలాంటి యూజర్ల వల్ల టోల్ పాస్ నిర్వహణ సమస్యగా మారుతోందని, ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోందని ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. అంతేగాక, కొందరు టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్నట్లు పేర్కొంది.అందుకే, వీటి కట్టడికి చర్యలు చేపట్టినట్లు జాతీయ రహదారుల సంస్థ తెలిపింది. లూజ్ ఫాస్టాగ్‌లను గుర్తించినప్పుడు సంబంధిత టోల్ కలెక్టింగ్ ఏజెన్సీలు వెంటనే దాన్ని రిపోర్ట్ చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ ఆదేశించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఈమెయిల్-ఐడీని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. ఆ రిపోర్ట్‌లను పరిశీలించిన తర్వాత.. సదరు ఫాస్టాగ్ యూజర్లను బ్లాక్‌లిస్ట్ జాబితాలో చేరుస్తామని స్పష్టం చేసింది.ఇటీవల జాతీయ రహదారులు(ఎన్‌హెచ్), జాతీయ ఎక్స్‌ప్రెస్‌వే(ఎన్‌ఈ)లపై వార్షిక ఫాస్టాగ్ టోల్‌పాస్ విధానాన్ని కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.3వేలతో ఫాస్టాగ్ టోల్‌పాస్ తీసుకునే కార్లు, జీపులు, వ్యాన్ల యజమానులు ఏడాదిపాటుగానీ, 200 ట్రిప్పుల వరకుగానీ జాతీయ రహదారులపై ప్రయాణించవచ్చని తెలిపింది. కొత్త విధానం వ్యక్తిగత కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే వర్తించనుంది. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి ఈ సదుపాయం అందుబాటులోకి రానుంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి: సీఎం రేవంత్

హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో భారీ సంఖ్యలో విద్యార్థులు చేరుతున్నారు. వీటికి సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలను సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా షేర్ చేస్తూ ప్రభుత్వ టీచర్లు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు."పదేళ్ల



చీకట్లను పారదోలి.. ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోశ్ఛరణలతో పవిత్రతను సంతరించుకున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్ధలవుతున్నాయి. పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్తు గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం. ఈ అక్షర యజ్ఞంలో చేతులు కలిపిన ప్రతి ఒక్కరికీ అభినందనలు"అని సీఎం పేర్కొన్నారు.

## నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే: అనిత

- చదువుకు మించిన ఆస్తి లేదన్న అనిత
- తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువేనని వెల్లడి
- అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన




అమరావతి: సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, తప్పుడు పోస్టులు పెట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సామాజిక మాధ్యమాల పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆడ, మగ అనే తేడా లేకుండా ఇద్దరినీ తల్లిదండ్రులు సమానంగా చూడాలని అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.తాను ఒకప్పుడు టీచర్ అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతానని అనిత అన్నారు. తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువు అని తెలిపారు. చదువుకు మించిన ఆస్తి లేదని చెప్పారు. కనిపించే దేవత అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు అందరూ చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు. జగన్ పాలనలో గంజా యి ఏరులై పారేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో గంజా యి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చుదామని పిలుపునిచ్చారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## సర్కార్ విఫలమైన చోటల్లా జగన్ ..!

### అమ్మఒడి లోకేష్ కనిపెట్టారా ? పేర్ని నాని కామెంట్స్..!

అమరావతి: రాష్ట్రంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ వరుస పర్యటనలు చర్చనీయాంశమవుతున్న వేళ ప్రభుత్వం వాటికి ఎక్కడిక్కడ అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు చేస్తోంది. దీనిపై వైసీపీ నేతలు ఇప్పటికే మండిపడుతున్నారు. తాజాగా జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనపై వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఎక్కడ విఫలమైతే అక్కడ బాధితులకు జగన్ అండగా నిలుస్తున్నారని పేర్ని తెలిపారు. వైయస్ జగన్ పర్యటనలతోనే రాష్ట్రంలో రైతులకు న్యాయం జరుగుతోందని పేర్ని తెలిపారు. - జగన్ వెళ్లి మాట్లాడాకే రైతుల సమస్యలపై ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. మిర్చి, పొగాకు, మామిడి పంటల కొనుగోళ్లలో జరిగింది ఇదేనన్నారు.వైయస్ జగన్ వస్తున్నారని తెలిసి ముందురోజు హడావుడిగా కొనుగోళ్లు చేశారని గుర్తుచేశారు. సబ్సిడీ ధరకు మామిడి కొనుగోళ్లకు జీవో ఎప్పుడిస్తారని పేర్ని ప్రశ్నించారు. రూ.260 కోట్లకు సంబంధించి తక్షణమే ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు.మామిడి కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు, మంత్రులు పచ్చి అబద్ధాలు చెప్పారని పేర్ని నాని ఆరోపించారు. 80 శాతం, 90 శాతం కొన్నట్టు ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్టేట్మెంట్ ఇచ్చారన్నారు. 67 శాతమే కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ వాస్తవం చెప్పారని పేర్ని తెలిపారు. రైతుల నుంచి ఎక్కడా కేజీ రూ.8లకు కొనుగోలు చేసిందే లేదన్నారు. ప్రభుత్వం రూ.4ల సబ్సిడీ ఇచ్చినట్టు చెప్పడం కూడా అబద్దమే అన్నారు.మరోవైపు అమ్మ ఒడిని తల్లికి వందనంగా మార్చేసి లబ్ధిదారులను తీవ్రంగా వంచించిందే కాకుండా ఆ పథకాన్ని లోకేష్ కనిపెట్టాడని చంద్రబాబు చెప్పడం విచిత్రంగా ఉందని




పేర్ని తెలిపారు. కొడుకు తప్పు చేస్తే తండ్రి దండించాల్సిందిబోయి తండ్రే బరితెగించి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. జనం నవ్వుతారనే కనీస ఆలోచన లేదన్నారు. ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శివకుమార్‌ను ఎవరో కొట్టారని సీఎం చంద్రబాబు హెలిక్యాప్టర్ లో నుంచి ఫోన్ చేసి మాట్లాడినట్టు ఆ పార్టీ ఎక్స్‌లో పోస్టు చేసిందని, మరి నిన్న కాకినాడలోని రంగరాయ మెడికల కళాశాలలో కీచకులు విద్యార్థినులను చెరబడితే చంద్రబాబు వారిని ఎందుకు పరామర్శించలేదని పేర్ని ప్రశ్నించారు. ఏడాదిగా రాష్ట్రంలో మహిళల మీద ఎన్నో దారుణాలు జరిగితే ఏ ఒక్క సంఘటనలోనూ బాధితులకు చంద్రబాబు ఫోన్ చేసి నేనున్నానని ధైర్యం చెప్పింది లేదన్నారు.


## ఏపీ మద్యం కేసు.. సిట్ ఎదుట విచారణకు హాజరైన రజత్ భార్గవ

విజయవాడ: మద్యం కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ సిట్ ఎదుట హాజరయ్యారు. అధికారులు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారిస్తున్నారు. శుక్రవారం 10 గంటలకు రజత్ భార్గవ విచారణకు హాజరుకావాల్సి ఉండగా.అనారోగ్యం రీత్యా రాలేనని బదులిచ్చారు. కానీ, తప్పనిసరిగా హాజరుకావాలని సిట్ స్పష్టం చేయడంతో ఆలస్యంగా విచారణకు హాజరయ్యారు. వైకాపా హయాంలో రజత్ భార్గవ ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పనిచేశారు. దీంతో



మద్యం విధానంపై విడుదలైన జీవోలు, లావాదేవీలు తదతర విషయాలపై సిట్ అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు నేతలు, అధికారుల్ని సిట్ విచారించి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# ఏ సమస్య వచ్చినా మీ నసీర్ ఉన్నాడు: ఒక్క ఫోన్ కాల్ చేస్తే స్పందిస్తా



గుంటూరు,జూలై 11 (రాయల్ జర్నలిజం) రాష్ట్రంలో సుపరిపాలన సువర్ణ అధ్యాయమని, నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ నసీర్ ఉన్నాడని గుర్తుంచుకోండని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన– మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగరంలోని నాలుగో వార్డు మారుతి నగర్ ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధి సారథికి ఘన స్వాగతం పలికారు. తమ జీవితాల్లో వెలుగులు నింపేందుకు నడుంకట్టిన తమ నాయకుడును మనసారా ఆశీర్వదించారు. చెల్లీ.. మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ కు వచ్చారా ? ఎలా జరిగింది ? మీ బిడ్డల భవిష్యత్తుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బంగారు బాటలు వేస్తారని తెలిపారు. ఇక మీ పిల్లల గురించి చింతే లేదని, రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దబోతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ లీడరని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల్లో ఉన్నతమైన ప్రగతి సాధిస్తున్నామని వెల్లడించారు. విద్యాపరంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నామని, వైద్య రంగంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీజీహెచ్ రూపురేఖలు మార్చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా వైద్యానికి ఇక్కడికే వస్తున్నారని చెప్పారు. ప్రతి గడపలోనూ సంతోషం కనిపిస్తోందని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్యాపరంగా ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదిస్తే వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అన్ని వార్డుల్లో రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి పనులు ప్రారంభించామని తెలిపారు. కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. వీటిని కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, రబ్బాని, హుస్సేన్, జాగర్లమూడి శ్రీనివాసరావు, అన్వ ర్, గుడిపల్లి వాణి, అచ్చయ్ కిరణ్, నాగిరెడ్డి, శ్రీను నాయక్, అం దే వెంకట్, ఆషా, సద్దాంహుస్సేన్, ఇర్షాద్, నాగేశ్వరి పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే ప్రజల వద్దకు పాలన సాధ్యమవుతోంది

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ప్రజలకు సత్వర న్యాయం జరుగుతోంది**
**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు,జులై 11(రాయల్ జర్నలిజం) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ప్రజలు వద్దకు పాలన సాధ్యమవుతోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా.., శుక్రవారం చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు 16 వార్డు, దుర్గా నగర్ కాలనీలోని రొశి నగర్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ పాల్గొన్నారు.అంతకుముందు 16వ వార్డుకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రొశి నగర్ కాలనీ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతంలోని గడప గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ.., ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.., వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియజేస్తూ.. ముందుకు సాగారు. అంతేకాకుండా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ.., కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ.., మరి కొన్నింటిని తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు,ప్రత్యేక ప్రతిభావంతులకు సకాలంలో పింఛన్ ను అందజేస్తున్నారా లేదా.., కూటమి ప్రభుత్వం పాలన ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. ఇందుకు ప్రజలు ,లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ... మాది ప్రజా ప్రభుత్వమన్నారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనాదక్షతను, ఇది మంచి ప్రభుత్వమని కొనియాడుతున్నారని ఎంపీ, ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కార్పోరేటర్ అశోక్, 16 వార్డు టిడిపి ఇన్చార్జ్ చిట్టిబాబు , ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నేటి సమకాలీన ప్రజాస్వామ్యానికి పంచ ప్రమాదాలు

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 11 : రానున్న 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మాసోత్సవం లో భాగంగా శుక్రవారం జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం, ఊరురా జనవిజ్ఞానం, భావపురి డెవలపర్స్ అసోసియేషన్, బాపట్ల ప్రాంతీయ కమిటీ లోని వివిధ సంఘాల ఐక్యవేదిక సహకారంతో బాపట్ల ఎన్ జి హెూమ్ లో జరిగిన అవగాహన సమావేశానికి అధ్యక్షుడు గా ఒంగోలు రత్తయ్య అధ్యక్షత వహించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి ప్రజాస్వామ్యం సామాజిక స్పృహ లౌకిక భావాలు, సమ సమాజ నిర్మాణం శాస్త్రీయ ఆలోచన గణతంత్ర రాజ్యం సామాజిక న్యాయం సామాజిక సంస్కరణ ఈ 10 అంశాల పై విస్తృతంగా ప్రజ ల్లో చర్చించాలని కోరారు. రానున్న ఆగస్టు మాసంలో విద్యార్థుల్లో వివిధ పోటీలు వ్యాసరచన పోటీలు జరపాలని సమావేశం నిర్ణయించడం జరిగింది. 100 ఏళ్ళ భారత స్వాతంత్ర్య భారత జాతీయ




ఉద్యమం, గురించి 75 ఏళ్ల పరిణామాలు రాజ్యాంగ పాలన (1950 నుంచి 2025) స్వతంత్ర భారత (1947..2025) 78 ఏళ్లు. పాడవోయి భారతీయుడా దేశభక్తి గీతాలతో విద్యాలయాలలో దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సామాజిక స్ఫూర్తితో సామాజిక శాస్త్రాలు రాజనీతి శాస్త్రం అధ్యయనం ఈ అంశాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోట వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగ పీఠిక లోని సెక్యులర్ సోషలిస్టు పదాలపై రాజ్యాంగం పై దాడి ప్రమాదకరం అని కోట వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఇటీవల హెూసబోలే వ్యాఖ్యానించటం ఈ సమావేశం ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ప్రాంతీయ కమిటీ కన్వీనర్ గురజాల శ్రీనివాసరావు, మువ్వ రమేష్ బాబు, ఏ గాంధీ, సూరిబాబు, శివయ్య, నాగేశ్వరరావు, ఎస్కే సుభాని, శ్రీనివాసరెడ్డి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్య వర్తిత్వం ద్వారానే వివాదాలు పరిష్కారం

**కొవ్వూరు**

రాష్ట్ర న్యాయధి కార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 16 వరుకు మధ్య వర్తిత్వం ఫై అవగాహనా కల్పించే ఉదేశ్వ%శీ%తో నిర్వహిస్తున్న కార్యక్రమం లో భాగం గ శుక్రవారం చైర్మన్ 9వ అదనపు జిల్లా జడ్జి ఎం .అనురాధ అద్యక్షతన కొవ్వూరు కోర్ట్ ప్రాంగణ%శీ%నుంచి విజయ్ విహార్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించారు మధ్యవర్తిత్వం ఫై న్యా య వాదులు కక్షి దారులు అవగాహన పెంచుకోవాలని రాబోయే రోజుల్లో కోర్ట్ లో మధ్య వర్తిత్వం ఫై ప్రాముఖ్యం పెరుగుతుందని న్యా య మూర్తి ఎం .అనురాధ గారు అన్నారు .ఈ కార్యక్రమం లో సీనియర్ సివిల్ జడ్జి జి .వి .ఎల్ .సరస్వతి .ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి .సాయి కృష్ణ .బార్ ప్రెసిడెంట్ .మెంబెర్స్ న్యాయ వాదులు .మీడియేటర్స్ పాల్గొన్నారు .

# మృతుడు బిల్లా రమేష్ కుటుంబానికి తోటి సహోద్యోగులు అందించిన ఆర్థిక సహకారం



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 11 : జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, ఆర్థిక సహాయాన్ని రమేష్ అమ్మమ్మకు అందజేసిన చీరాల డీఎస్పీ మోయిన్ ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్ బిల్లా రమేష్ ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని నిశ్చయించుకున్న తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది అందరూ కలిసి రూ. 1,58,500/– నగదు సమకూర్చారు. ఆ మొత్తాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ శు క్రవారం స్వయంగా వేటపాలెంలోని బిల్లా రమేష్ ఇంటి దగ్గరకు వెళ్ళి వృద్ధాప్యంలో ఉన్న వాళ్ళ అమ్మమ్మ ను పరామర్శించి నగదును అందజేసినారు. రమేష్ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినాడు. ఈ క్లిష్ట సమయంలో ఆయన అమ్మమ్మ దాసరి సుబ్బులు తల్లి స్థానంలో ఉండి అన్ని బాధ్యతలను భుజాన వేసుకొని రమేష్ ను పెంచి పోషించారు. రమేష్ అకాల మరణంతో కుటుంబం తీవ్ర శోకంలో మునిగిపోయింది. ఈ కష్టకాలంలో 2009 కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన రమేష్ మిత్రులు, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో స్వచ్ఛందంగా రూ. 1,58,500/– నగదు సేకరించారు. ఆ మొత్తాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ స్వయంగా వేటపాలెం లోని బిల్లా రమేష్ ఇంటి దగ్గరకు వెళ్లి, ఆ మొత్తాన్ని వృద్ధాప్యంలో ఉన్న రమేష్ అమ్మమ్మ దాసరి సుబ్బులు కి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సహెూద్యోగుల మధ్య ఉన్న మానవతా విలువలు, సానుభూతి, అండగా నిలబడే భావన స్పష్టంగా వెల్లడైంది. ఇది ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.



# పర్రె కోటయ్యకు గౌరవ డాక్టరేట్ ప్రధానం....

**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై నిరంతర కృషికి “భారత్ సేవా రత్న” జాతీయ పురస్కారం**
**ఆటో డ్రైవర్ కోటయ్య స్థాయి నుండి అంచలంచెలుగా డాక్టర్ కోటయ్య గా ఎదిగిన అతని ప్రస్థానం...**



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 11: శుక్రవారం హైదరాబాద్ పట్టణంలో మనం ఫౌండేషన్ సంస్థవారు జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్యకు గౌరవ డాక్టర్ ప్రధానం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అలుపెరగని కృషి చేసినందుకు గాను డాక్టర్ పర్రె కోటయ్యకు భారత్ సేవా రత్న జాతీయ పురస్కారం లభించడం విశేషం. బాపట్ల జిల్లా నగరం మండలం పెద్దపల్లి శివారు దేవరకొండ వారి పాలెం అనే మారుమూల గ్రామం నుండి ఒక సామాన్య ఆటో డ్రైవర్ గా మొదలైన పర్రె కోటయ్య ప్రస్థానం నేడు భారత్ సేవరత్న జాతీయ పురస్కారం వరకు కొనసాగింది. ప్రజా సంఘ నాయకుడిగా డాక్టర్ పర్రె కోటయ్య ప్రభుత్వంచే అలక్ష్యం చేయబడిన గిరిజనులకు బాసటగా నిలచి గిరిజనులు నివసించడానికి ఇండ్ల స్థలాలు, వారి జీవనానికి జాతీయ ఉపాధి పని కార్డులు, రేషన్ కార్డులు, గుర్తింపు లేని గిరిజనుల జీవితాలకు గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు) అందించడంలో అలుపెరగని పోరాటం చేసి గిరిజన గుండెల్లో గుడి కట్టుకున్నాడు. కరోనా కష్టకాలంలో ఊరి వెలుపల ఉన్న గిరిజనులకు అన్నదాత గా గిరిజనుల కడుపు నింపి విశేషమైన సేవలు అందించాడు. పారిశుద్ధ్య కార్మికులు ,అంగన్వాడీ కార్యకర్తల జీతాల పెంపు విషయమై పలు నిరసన కార్యక్రమాలలో పాల్గొని కార్మికులకు అండగా ప్రభుత్వానికి తన దిక్కార స్వరాన్ని వినిపించాడు. ప్రజా సమస్యల పరిష్కారంలో తన సేవలు విస్తృతస్థాయిలో అందించుటకు వరుసుగా 2019 సార్వత్రిక ఎన్నికలలో ఇండియన్ లేబర్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా, 2024 జై భీమ్రావు భారత్ పార్టీ తరపున ఎంపీగా నామినేషన్ వేసి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు రూపుమాపడానికి పోటీ చేశాడు. ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ అధినేత డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ... 18 దేశాల్లో తన ఫౌండేషన్ ద్వారాసేవలు అందిస్తున్నామని మనం ఫౌండేషన్ తరపున పర్రె కోటయ్యకు గౌరవ డాక్టరేట్ జాతీయ పురస్కారం అందించడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. “భారత సేవా రత్న” జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కోటయ్య మాట్లాడుతూ తాను చేసిన చిన్న చిన్న సేవ కార్యక్రమాలకు గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉందని, జాతీయ పురస్కారం అందుకోవటం మరింత బాధ్యత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవ రమేష్ రాంజీ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్ (రిటైర్డ్) సుబ్బారావు, యోగివేమన విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి, అభిలాష న్యూస్ చీఫ్ ఎడిటర్ శ్రీకాంత్ కోండ్రు, స్టేట్ బ్యూరో చీఫ్ పెరికల బాబు తదిరులు పాల్గొన్నారు.



# ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ప్రచార బ్యానర్ను ఆవిష్కరించిన కలెక్టర్



అమలాపురం(రాయల్ జర్నలిజం) జూలై 11: ప్రపంచ వ్యాప్తంగా జనాభా కు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటా రని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ప్రచార బ్యానర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాభా పెరుగుదల సవాళ్లు మరియు అవకాశాల గురిం చి అవగాహన పెంచడం లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి, వనరు లకు సమాన ప్రాప్యత, పునరుత్పత్తి హక్కులు మరియు లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయా లని సూచించారు. జనాభా దినోత్సవం, పెరుగుతున్న ప్రపంచ జనాభా వల్ల కలిగే క్లిష్టమైన సమస్యలపై దృష్టి ని ఈ దినోత్సవం ఆకర్షిస్తుం దన్నారు భారతదేశం వంటి దేశాలు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా మారుతున్నం దున, ఆరోగ్యం, విద్య అందరికీ సమాన అవకా శాలను కలిగించే సమ్మెలిత విధానాలపై దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్రం గా చర్చించాలని సూచించారు 2025 సంవ త్సరానికి న్యాయమైన ఆశాజనకమైన ప్రపంచంలో యువత కోరుకునే కుటుం బాలను సృష్టించడానికి వారిని శక్తివంతం చేయడం, ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యక రమైన సమయం మరియు అంతరం అనే ఇతివృత్త%శీ%తో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుండి ర్యాలీని నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర తెలిపారు.. ఈ సంవ త్సరం యువతకు కుటుంబ నియంత్రణ గురించి సమా చారంతో కూడిన నిర్ణయా లు తీసుకోవడానికి దృష్టి కేంద్రీక రించాలన్నారు అవసరమైన సాధనాలు, సమాచారం వనరులను అందించడంపై స్థిరమైన సమ్మిళిత భవిష్యత్తును నిర్మించడంలో కీలకమైన పునరుత్పత్తి ఎంపికలలో స్వేచ్ఛ, భద్రత గౌరవాన్ని నిర్ధారించ డానికి ప్రపంచ వ్యాప్త ప్రయ త్నాలను ఈ థీమ్ నొక్కి చెబు తుంద న్నారు. జనాభా దినోత్స వం జనాభా ధోరణులు పర్యా వరణం, ఆర్థిక వ్యవస్థ సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో ప్రజలకు అవగా హన పెంపొందించాలన్నారు. వాతా వరణం, ఆహార సరఫరా, నీటి వనరులు, గృహనిర్మాణం మరియు మౌలిక సదు పాయా లపై అధిక జనాభా ప్రభావాన్ని హైలైట్ చేయాలన్నారు . కుటుంబ నియంత్రణ మరియు పునరుత్పత్తి ఆరోగ్య సేవలను పొంద డాన్ని ప్రోత్సహించడం. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ ద్వారా లింగ సమానత్వానికి మద్దతు ఇవ్వడం వంటి చర్చలు నిర్వహించామన్నారు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్స హించడం పట్టణ ప్రణాళి కను మెరుగు పరచడం.బాధ్యతాయుతమైన జనా భా విధానాలు సామాజిక సంక్షేమ సంస్కరణలను ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వా లను ఈ దినోత్సవం ప్రేరేపించి గుర్తు చేస్తుంద న్నారు.భవిష్యత్ తరాలకు జీవన నాణ్యతను నిర్ధారిస్తూ వృద్ధిని బాధ్యతా యుతంగా ఎలా నిర్వహిం చాలనే దాని గురించి ప్రపంచవ్యాప్త సంభాషణ తూ కూడిన ప్రసంగాలు నిర్వహిం చడం జరిగిందన్నారు ముఖ్యంగా యువతను శక్తివంతం చేయడం వనరులు జనాభాను బేరీజు వేస్తూ జనాభా సమతుల్య తను పాటించే సమిష్టి భాగస్వామ్యాన్ని ఈ దినోత్సవం గుర్తు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్వో భరత్ లక్ష్మి, డి ఐ ఓ . సత్యనారాయణ ఐసిడిఎస్ పిడి శాంత కుమారి పాల్గొన్నారు

# జిజిహెచ్ లో పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## సిఐటియు శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన



కాకినాడ((రాయల్ జర్నలిజం) జూలై 11: కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మధ్యాహ్నం ఆసుపత్రి ఆవరణలో తల్లి బిడ్డ విగ్రహం వద్ద సిఐటియు శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ జి. బేబి రాణి, కో కన్వీనర్ చంద్రమళ్ళ పద్మ లు మాట్లాడుతూ కాకినాడ జిజిహెచ్ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు ఆరోగ్య ప్రదాయిని గా సేవలు అందిస్తుందన్నారు. ఈ ఆసుపత్రి లో నర్సింగ్ మొదలుకొని వివిధ విభాగాల్లో పారా మెడికల్ విద్యార్థినిలు ప్రతి నిత్యం ట్రైనింగ్ కొరకు వస్తూ ఉంటారని తెలిపారు. కొంతమంది కామాంధులు మార్కుల పేరుతో విద్యార్థినులను లోబరుచుకోవడం , వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడం జరుగుతుందన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్ చక్రవర్తి అతని టీం ను ఉద్యోగాల నుండి తొలగించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిజిహెచ్, ఆర్.ఎం.సి. లలో అవసరమైన ప్రదేశాలలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేసి , సక్రమంగా పని చేయిస్తే ఇటువంటి ఘటనలను ప్రాథమిక దశలోనే అడు?కునే అవకాశం ఉంటుందన్నారు. ఆడపిల్లల జోలికొస్తే తాటతీస్తానని ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిజిహెచ్ ఘటనపై స్పందించాలన్నారు.ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ షాన్మోహన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కలెక్టర్ స్పందిస్తూ ఆ నలుగురు దోషులను సస్పెండ్ చేసామని, సమగ్ర విచారణ తరువాత మరింతగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా నేతలు జి. బేబి రాణి, చంద్రమళ్ళ పద్మ లతో పాటు జి. రామలక్ష్మి, సిహెచ్. వేణు, ఎం. నాగలక్ష్మి, జె. లక్ష్మీప్రియ, దడాల పుష్పరాగం, పద్మ, రాజీ, కె. భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, ఎం. కుమారి, మంగతాయారు, రాజు తలుపులమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ, నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ, శానిటేషన్ యూనియన్ నాయకులు ఆర్. రమేష్, వివిఎన్ కుమార్, శ్రీకాంత్, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏసూరి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహేంద్రవాడ గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం



అనపర్తి((రాయల్ జర్నలిజం)జూలై 11: అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామ%శీ%లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమ%శీ%లో భాగంగా, ఈ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి, ఇంటింటికి వెళ్ళి ఈ ఏడాది కాలంలో చేసిన గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దాదాపుగా 8 కోట్ల 34 లక్షల రూపాయలు, రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు, ఈ 11 సంవత్సరాలకాలంలో ప్రధాని మోదీ గారి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కర పత్రాలను అందించి, వివరిస్తున్న అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహేంద్రవాడ గ్రామంలో జరిగినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన మొత్తం. 8 కోట్ల 34 లక్షల రూపాయలు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనపర్తి నియోజకవర్గంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు రూ. 160.3 కోట్ల రూపాయలు,రైల్వే శాఖ నుండి 292.10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుంది,అనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మొత్తంగా 452.4 కోట్ల రూపాయలు,సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ది మొత్తం రూ. 314.02 కోట్లు, .ఈ కార్యక్రమ%శీ%లో అనపర్తి మండల ఎన్డిఏ నాయకులు,మహేంద్రవాడ గ్రామ ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు,తెలుగు మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎవరి నుంచైనా డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది

## ఖచ్చితంగా ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ జరగాలి: కలెక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం(రాయల్ జర్నలిజం)) జూలై 11: జగన్నాధపురం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటి వద్దనే పంపిణీ పై ఆరోపణలు నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో ఫిర్యాదుల పై విచారణ చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.శుక్రవారం మధ్యాహ్నం నల్లజర్ల మండలం జగన్నాధపురం గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జగన్నాధపురం గ్రామంలో 496 మందికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల అందచేయ్యాడం జరుగుతోందని, అందులో 22 శాతం మంది ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చెయ్యడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఖచ్చితంగా ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఉదయం 7 గంటల సమయంలో పెన్షన్ పంపిణీ కోసం పి డి వో లు గ్రామానికి వొచ్చిన వారు ఇంటింటికి తిరిగి పెన్షన్ అందచేస్తున్న సమయంలో కొందరు పనులకి వెళుతూ, పెన్షన్ తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఇంటి వద్దనే పెన్షన్ అందచేయాల్సి ఉందన్నారు. జగన్నాధపురం గ్రామంలో 66 శాతం మంది పంపిణీ పై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. నూరుశాతం లక్ష్యాల్ని సాధించాలని పేర్కొన్నారు. పెన్షన్ దారుల నుంచి ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు వసూలు చెయ్యరాదని,అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనపర్తి - 2 సచివాలయం పరిధిలో 100 శాతం ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేస్తూ,జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా లబ్దిదారులకు ముందస్తు సమాచారం ఇచ్చి ఇంటి వద్దనే అందుబాటులో ఉండేలా చూసుకోవాలనీ కలెక్టరు సచివాలయ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఎ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి, సచివాలయ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాళ్లరేవు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ పార్టీ సెక్రటరీ యాక్టివిటీగా కాల వెంకట రమణ

తాళ్ళరేవు(రాయల్ జర్నలిజం) జూలై 11: తాళ్లరేవు మండలం వైయస్సార్ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా సెక్రెటరీ యాక్టివిటీ గా నియమితులైన తాళ్ళరేవు మండలం పటవలా గ్రామం కు చెందిన సీనియర్ నాయకులు కాల వెంకటరమణ ను నూతనంగా నియమించడం జరిగిందిఈ సందర్భంగా పటవల గ్రామ వైసిపి నాయకులు ఊబ కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయనకు స్వాలువ కప్పి పూలదండ ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంలో మేకల రాము పోతురాజు సందీప్ మరియు దిలీప్ తదితరులు పాల్గొని సత్కరించడం జరిగింది




# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, అండర్- 19 హాకీ టోర్నమెంట్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 11: ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, అండర్- 19 హాకీ టోర్నమెంట్ పోటీల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఆగస్టు నెలలో జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, అండర్-19 హాకీ టోర్నమెంట్ పోటీలకు చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పౌరసరఫరాల, ట్రాన్స్ పోర్ట్, ట్రాఫిక్ పోలీసులు ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో చేయాల్సిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, వసతి, భోజన సదుపాయాలకు సంబంధించి అనువైన ప్రదేశాలను పరిశీలించారు. క్వాష్ కోర్టు, వ్యెట్ లిఫ్టింగ్, డీఎస్ఏ భవనాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ఆగస్టు ఒకటి నుంచి 12వ తేదీ వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు, ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జిల్లా క్రీడా మైదానం వేదికగా జరగనున్నాయన్నారు. ఈ రెండు కార్యక్రమాల నిర్వహణ జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చనున్నమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వసతులు కల్పించాలన్నారు. ఇందుకు అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ నగర పాలక సంస్థ ఎడీసీ కేపీ.సుధాకర్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.దేవులా నాయక్, సమాచార శాఖ డీడీ డీ.నాగార్జున, ఎంహెచ్ఓ డా.పృధ్వీచరణ్, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, హాకీ ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ బి.రవిరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా అభిప్రాయంపై అంబటి హర్షం



కాకినాడ (రాయల్ జర్నలిజం) జూలై 11 : తన శేష జీవితంలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి వినియోగిస్తానని కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా ప్రకటించడంపై ప్రకృతి వ్యవసాయ ప్రచారకులు ప్రకృతి వ్యవసాయకులు మరియు వాతావరణ నిపుణులు అంబటి శివప్రసాద్ (రాజమండ్రి) ఆగ్రో టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మధు వల్లూరి కాకినాడ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మధు వల్లూరి (కాకినాడ) సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో హర్షాన్ని వ్యక్తం చేశారు .ప్రకృతి వ్యవసాయం ద్వారా చేకూరే లాభాలను అమిత్ షా వివరించడం అద్భుతంగా ఉందని, క్రిమి సంహారక మందుల వినియోగం ద్వారా జరిగే ఉత్పత్తులు దానిని ద్వారా సంక్రమించే వివిధ రోగాలను విశ్లేషించిన తీరు అద్భుతం అని వారు అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే ప్రయోజనాలను సహజ వ్యవసాయ విధాన సాధకులు తెలుగు రాష్ట్రాలలో ప్రకృతి వ్యవసాయ సృష్టికర్త విజయ్ రామ్ కృషి ఫలితంగా నేడు వందల సంఖ్యలో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపడం శుభ పరిణామం అని వారు అన్నారు. అమిత్ షా ప్రకటనతో దేశవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయానికి ప్రత్యేక గుర్తింపు మరియు ప్రాచుర్యం లభించే అవకాశం ఉందని అన్నారు .ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎంతో మేలు జరగడమే కాక అనారోగ్య రహిత సమాజానికి శ్రీకారం చుట్టిన వారం అవుతామని చెప్పారు. ప్రాథమిక దశలో కొంచెం కష్టం అయినప్పటికీ దీర్ఘకాలిక ప్రయోజనాల ద్వారా రానున్న సమాజానికి సురక్షితమైన భూమి కి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించిన వారు అవుతారని వారు స్పష్టం చేశారు. గాలి ,నీరు, వాయువు, భూమి కలుషితం కాకుండా కాపాడగలమని అందుకు కారణం ప్రకృతి వ్యవసాయం ద్వారానే సాధ్యమని అంబటి అభిప్రాయపడ్డారు .గో ఆధారిత వ్యవసాయం ద్వారా గోరక్షణతో పాటు వాటి ఉత్పత్తుల్లో కలిగే పోషకాలను భూమికి తద్వారా మానవ శరీరానికి అందించడానికి ప్రకృతి వ్యవసాయం గొప్ప సాధన గా వారు పేర్కొన్నారు.ఉమ్మడి గోదావరి జిల్లాలలో ప్రకృతి వ్యవసాయానికి పెద్ద ఎత్తున కృషి జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభిప్రాయంతో మరింతగా రైతులలో ఆత్మవిశ్వాసం పెరగడానికి ఎక్కువ అవకాశం ఉందని అన్నారు. ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇవ్వడం కూడా ఆంధ్ర అన్నపూర్ణ అనే నానుడికి మరింతగా గుర్తింపు తీసుకోవడానికి అవకాశం ఉందని వారు అన్నారు. ఈ వివరాలు ను వేముగంటి నరసింహ రావు, డాక్టర్ వై వి పరశురామ్, యాతగిరి మద్వేష్ తెలిపారు.

## వారి ఖాతాల్లోకి రూ.18 వేలు, రూ.6 వేలు.. మంత్రి తుమ్మల కీలక ప్రకటన



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం నేతన్నకు భరోసా పథకం కింద చేనేత కార్మికులకు రూ. 48.8 కోట్లు కేటాయించింది. జియో ట్యాగ్డ్ మగ్గాలపై పనిచేసే కార్మికులకు ఏటా రూ. 18 వేలు, అనుబంధ కార్మికులకు రూ. 6 వేలు రెండు విడతల్లో అందించనున్నట్లు మంత్రి తుమ్మల ప్రకటించారు. చేనేత రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. నేతన్నకు భరోసా పథకం కింద రూ. 48.8 కోట్లు కేటాయించినట్లు చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ నిధులు కార్మికులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఉపయోగపడతాయన్నారు. నేతన్నకు భరోసా పథకం కింద కార్మికుల నమోదు ప్రక్రియ పూర్తైన తర్వాత, మగ్గంపై పనిచేస్తున్న కార్మికులకు ఏటా రూ. 18 వేల చొప్పున, అనుబంధ కార్మికులకు రూ. 6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ మొత్తాన్ని రెండు విడతల్లో విడుదల చేయనున్నట్లు చెప్పారు.ముఖ్యంగా జియో ట్యాగ్ చేసిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఇది పథకం అమలులో పారదర్శకతను పెంచుతుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సచివాలయంలో చేనేత, జౌళి పథకాలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల వ్యక్తిగత రుణమాఫీ పథకాన్ని వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం చేనేత కార్మికులపై ఉన్న ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని చెప్పారు. అదే విధంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) కోసం యాదాద్రి జిల్లా పోచంపల్లిలో శాశ్వత భవనాలను నిర్మించాలని మంత్రి సూచించారు. దీని ద్వారా చేనేత రంగానికి సంబంధించిన సాంకేతిక విద్య, పరిశోధనలకు మరింత ఊతం ఇస్తుందన్నారు. తద్వారా కార్మికులకు నైపుణ్య అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రానికి మరో అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ తెలంగాణ చేనేత సేవా కేంద్రాన్ని 'ప్రొడక్ట్ అండ్ డిజైన్ డెవలప్‌మెంట్' విభాగంలో జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ఆగస్టు 7న ఢిల్లీలో జరగనున్న 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రదానం చేయనున్నారు. తెలంగాణ చేనేత సేవా కేంద్రం డైరెక్టర్ అరుణ్‌కుమార్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు.దేశవ్యాప్తంగా ఉన్న 38 చేనేత సేవా కేంద్రాలు, వాటి డైరెక్టర్ కార్యాలయాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను నిశితంగా పరిశీలించిన తర్వాత 2024-25 సంవత్సరానికి గాను 'ప్రొడక్ట్ అండ్ డిజైన్ డెవలప్‌మెంట్' విభాగంలో తెలంగాణను ఎంపిక చేశారు. ఈ పురస్కారానికి ఎంపికైనందుకు అరుణ్‌కుమార్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ చేనేత కళాకారులకు, డిజైనర్లకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు.

## తెలంగాణ ఉద్యాన వర్సిటీ కొత్త పథకం.. ఆ రైతులకు పూర్తిగా ఉచితం



హైదరాబాద్: తెలంగాణలోని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ రైతులకు తీపి కబురు చెప్పింది. ఆయా రైతులకు సోనాలి జాతి కోడి పిల్లలను ఉచితంగా పంపిణీ చేసే పథకాన్ని ప్రారంభించింది. ఇది రైతుల అదనపు ఆదాయం కోసం ఉద్దేశించినదని అధికారులు తెలిపారు. తొలి విడతలో మహబూబాబాద్, ములుగు, నల్గొండ జిల్లాల్లో, తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఒక్కో రైతుకు 10 కోడి పిల్లలు అందజేస్తారు. ఇవి త్వరగా పెరిగి గుడ్లు, మాంసం ద్వారా రైతులకు ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి. తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ రైతులకు అదనపు ఆదాయాన్ని అందించే లక్ష్యంతో కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద, అర్హులైన ఎస్సీ, ఎస్టీ రైతులకు సోనాలి జాతి కోడి పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ పథకం కోసం విశ్వవిద్యాలయానికి ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికల కింద కేటాయించిన నిధులను వినియోగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ రైతులు అధికంగా నివసించే ప్రాంతాలలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ జరుగుతోంది.గురువారం (జులై 10) మహబూబాబాద్ జిల్లాలోని మల్యాల దర్యా తండాలలో ఈ కోడి పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం డీన్ జె. చీనా నాయక్ ప్రారంభించారు. మల్యాల, దర్యా తండాల్లో మొత్తం 300 ఎస్సీ, 100 ఎస్టీ కుటుంబాలకు చెందిన రైతులకు కోడి పిల్లలను అందజేశారు. ప్రతి రైతు కుటుంబానికి 6 వారాల వయస్సున్న 10 సోనాలి జాతి కోడి పిల్లలు (రెండు పుంజులు, ఎనిమిది పెట్టలు) చొప్పున పంపిణీ చేస్తున్నారు. తొలి విడతలో మహబూబాబాద్, ములుగు, మరియు నల్గొండ జిల్లాల్లో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందని అధికారులు తెలిపారు. రెండో విడతలో రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కూడా ఈ పథకాన్ని విస్తరించనున్నట్లు చెప్పారు.సోనాలి జాతి కోడి పిల్లలు వేగంగా పెరుగుతాయి. కేవలం 60 రోజుల్లో 2-3 కిలోల బరువు పెరుగుతాయని అంచనా. అంతేకాకుండా పెట్టలు రెండో నెల నుంచే గుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి. దీనివల్ల రైతులు గుడ్లు, మాంసం అమ్మకాల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు. ఈ పథకం రైతుల జీవన ప్రమాణాలను పెంపొందించడంలో ఎంతగానో సహాయపడుతుందని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ దండా రాజిరెడ్డి తెలిపారు. కోళ్ల పెంపకం ద్వారా రైతులు స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత సవాల్.. డైవర్షన్ పాలిటిక్స్ వద్దంటూ సెటైర్లు!



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం కాదు, తామే పోలీస్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని, మహిళలకు నెలకు రూ. 2,500 ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి, అసమర్థ ముఖ్యమంత్రి అనే బిరుదు ఇచ్చామని కవిత విమర్శించారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పదే పదే అసెంబ్లీకి రావాలంటూ సీఎం రంకెలు వేస్తున్నారని, ముందు మహిళలకు ఇస్తానన్న హామీల గురించి మాట్లాడాలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం కాదు.. తామే మీ పోలీస్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామంటూ సెటైరికల్‌గా మాట్లాడారు. డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడటం మానుకొని మహిళలకు ఎందుకు తులం బంగారం ఇస్తలేరో చెప్పాలంటూ ప్రశ్నించారు. తెలంగాణ జాగృతిలో కొత్తగూడెం సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీరన్న చేరిక సందర్భంగా కవిత మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని మహిళలకు ఇస్తానన్న నెలకు రూ. 2,500ను ఎందుకు ఇవ్వడం లేదో చర్చ చేద్దామన్నారు. తులం బంగారం ఎందుకు ఇస్తలేరో.. పింఛన్లు ఎందుకు పెంచడం లేదో చర్చిద్దామన్నారు. మీ మోసాలను ప్రజలు గమనిస్తూనే ఉంటారని గుర్తుంచుకోవాలని ఆమె చెప్పారు.తెలంగాణ జాగృతిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతపరుస్తామని, సీఐటీయూ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వీరన్న, ఆయన అనుచరుల చేరికపై కవిత హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం జై తెలంగాణ అనడం లేదని, రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందో అందరం చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో సంపూర్ణ రైతు రుణమాఫీ కాలేదని.. చర్చకు రమ్మంటే సీఎం పారిపోయాడంటూ ఎద్దేవా చేశారు.సింగరేణిని రేవంత్ రెడ్డి అస్సలు పట్టించుకోవడం లేదని, కనీసం ఉద్యోగాలు కూడా రావడం లేదంటూ కవిత విమర్శిం చారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి, అసమర్థ ముఖ్యమంత్రి అనే బిరుదు ఇచ్చామన్నారు. కొత్తగూడెం అంటేనే పరిశ్రమల జిల్లా అని.. స్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని పునరుద్ధరణ చేయాలని ఆమె కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ.. భద్రాచలం చుట్టుపక్కలున్న ఐదు గ్రామ పంచాయతీలు ఆందోళనలో ఉన్నాయన్నారు. భద్రాచలం రాముడి భూములు పురుషోత్తప ట్నంలో ఉన్నాయని, ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు తుమ్మల చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఒక్కసారిగా పోలీస్ స్టేషన్‌కు 70 మంది విద్యార్థులు.. ఎందుకో తెలిస్తే బిత్తరపోతారు..



అమరావతి: సాధారణంగా నేరాలు , గొడవలు జరిగితే పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతారు. సమస్యల సాధన కోసం పాఠశాల విద్యార్థులు నిరసన ప్రదర్శనలు చేస్తారు. అవసరమైతే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తారు. కానీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లే సమస్యలు పాఠశాల విద్యార్థులకు ఉండవు. కానీ ఇక్కడి విద్యార్థులు మాత్రం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. తమ సమస్యపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ విద్యార్థులకు వచ్చిన సమస్య ఏంటి..? ఎవరిపై విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారో.. తెలుసుకోవాలంటే ఏ స్టోరీ చదవాల్సిందే.సూర్యాపేట జిల్లా ఆత్మకూరులో సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఉంది. ఈ హాస్టల్‌లో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 5 నుంచి 10 తరగతి చదువుకునే 70 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు సరిపడ భోజనాన్ని హాస్టల్ సిబ్బంది సిద్ధం చేయాల్సి ఉంటుంది. కానీ కొన్ని రోజులుగా హాస్టల్ సిబ్బంది కేవలం 50 మంది విద్యార్థులకు సరిపడే భోజనాలు మాత్రమే సిద్ధం చేస్తున్నారు. దీంతో పాఠశాల నుంచి త్వరగా వచ్చిన మొదటి 50 మంది విద్యార్థులకు మాత్రమే భోజనం సరిపోతోంది. మిగిలిన 20 మంది విద్యార్థులు భోజనం లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థులకు ఏం చేయాలో అర్థం కాలేదు. చివరికి హాస్టల్ వార్డెన్ రవి కుమార్ దృష్టికి తీసుకుపోయే ప్రయత్నం చేశారు. అయినా హాస్టల్లోనే 70 మంది విద్యార్థులకు సరిపడా భోజనం మాత్రం సిబ్బంది వండడం లేదు. దీనిపై తీవ్ర నిరాశకు గురైన విద్యార్థులు సిబ్బందిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా మాట్లాడారు. హాస్టల్ వార్డెన్ రవికుమార్‌ను సంప్రదించే ప్రయత్నం చేశారు. ఆయన అందుబాటులోకి రాకపోవడంతో విసిగిపోయి హాస్టల్‌లో భోజనం పెట్టకపోవడంతో హాస్టల్ విద్యార్థులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు.హాస్టల్‌లో తమకు సరిపడా భోజనం పెట్టడం లేదంటూ వార్డెన్ రవికుమార్‌పై విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న ఎస్సై శ్రీకాంత్.. విద్యార్థులతో కలిసి హాస్టల్‌కు వెళ్లారు. హాస్టల్ పరిస్థితిని పరిశీలించిన ఎస్సై శ్రీకాంత్.. విద్యార్థుల ఫిర్యాదును వార్డెన్ రవి కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. పోలీసుల సమాచారంతో హాస్టల్‌కు చేరుకున్న వార్డెన్.. విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశాడు. అయితే వార్డెన్ స్థానికంగా అందుబాటులో ఉండకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని విద్యార్థులు స్పష్టం చేశారు. విద్యార్థుల ఫిర్యాదుపై, హాస్టల్ వార్డెన్‌పై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, హాస్టల్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పోలీసులు వార్డెన్‌ను హెచ్చరించారు. ఈ ఘటనపై విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దయారాణి తెలిపారు.విద్యార్థులు కడుపు నింపుకోవడానికి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి, హాస్టల్ వార్డెన్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. భోజన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత గల అధికారులు, నిర్లక్ష్యం వహిస్తే, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉంటూ విద్యార్థుల బాధ్యత చూడాల్సిన వార్డెన్‌పై ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించి , హాస్టల్ నిర్వహణలో పారదర్శకతను, బాధ్యతాయుతమైన విధానాలను తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# తక్షణమే ఆ ఉద్యోగులను తొలగించండి: టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు? : బండి సంజయ్



తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు బండి సంజయ్. అనంతరం కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారుని.. వారిని వెంటనే తొలగించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో టీటీడీని రిక్వెస్ట్ చేయడం లేదు.. ఘాటుగా హెచ్చరిస్తున్నానని చెప్పారు బండి సంజయ్. ఇంకెన్ని రోజులు అన్యమతస్తులను కొనసాగిస్తారు.. వెంటనే ఫుల్ స్టాప్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంక్ రాజకీయాలకు టీటీడీని వాడుకోవద్దంటూ బండి రిక్వెస్ట్ చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.హిందువుల ఆస్తి తిరుమల. విదేశీయులు, అన్యమతస్తులు స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరి. దురదృష్టమేమిటంటే టీటీడీలో వెయ్యి మందికిపైగా ఇతర మతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి హిందు మతంపై, దేవుడిపై నమ్మకం లేదు. అట్లాంటోళ్లకు ఉద్యోగాలివ్వమేంటి? వాళ్లను కొనసాగించడమేంటి? ఇట్లాంటి పద్ధతి మంచిది కాదు. ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందున ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోంది. స్వామివారిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారు. హిందువులంతా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఎప్పుడో వాళ్లను నియమించారని చెప్పి తప్పించుకోవడం సరికాదు. తక్షణమే వాళ్లను తొలగించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

ఆ దేవాలయాలను అభివృద్ధి చేయాలి: తెలుగు రాష్ట్రాల్లో కనీసం ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను గుర్తించి టీటీడీ నిధులు కేటాయించాలని బండి సంజయ్ కోరారు. కరీంనగర్ లో భూమిపూజ చేసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.


బండికి ప్రధాని మోదీ జన్మదిన శుభాకాంక్షలు:బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని కోరుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో జీవించాలి. దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండాలి. శక్తివంతమైన భారత్ నిర్మాణం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామి వారిని వేడుకున్నానని బండి సంజయ్ చెప్పారు.

# ప్రధాని మోదీ భవితవ్యంపై చర్చ

న్యూఢిల్లీ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. చర్చనీయాంశం అయ్యాయి. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో పెద్ద డిబేటే నడుస్తోంది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు సైతం తమ అభిప్రాయాలను వెల్లడిస్తోన్నారు.75 సంవత్సరాలు వచ్చిన తరువాత రాజకీయాల నుంచి పదవీ విరమణ చేయాల్సిన అవసరం ఉందని మోహన్ భగవత్ తేల్చి చెప్పారు. భారతీయ జనతా పార్టీ విధానం కూడా ఇదేనని వ్యాఖ్యానించారు. 2014లో బీజేపీ వ్యవస్థాగతంగా ఈ నిబంధనను పకడ్బందీగా అమలు చేసిన విషయాన్నీ ఆయన గుర్తు చేశారు.ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం నాగ్ పూర్ లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకులు 75 ఏళ్ల వయసు వచ్చాక, హుందాగా తప్పుకోవాలని, ఇతరులకు అవకాశం ఇవ్వాలని స్పష్టం చేశారు. రాజకీయాల వైపు యువతను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, సీనియర్లు వారికి చుక్కానిలా వ్యవహరించాలని అభిప్రాయపడ్డారు.75 సంవత్సరాలు నిండిన తరువాత రాజకీయాల నుంచి వైదొలగాలనే నిర్ణయం.. అప్పట్లో ఎల్ కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి, వంటి పలువురు సీనియర్ నాయకుల పదవీకా లాన్ని ప్రభావితం చేసింది. వారందరూ తెరమరుగు అయ్యారు. క్రియా శీలక రాజకీయాల నుంచి తప్పుకొన్నారు.ఇప్పుడు 75 సంవత్సరాలకు చేరువ అవుతోన్న నాయకులు బీజేపీలో చాలామందే ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్.. వంటి సీనియర్ల వయస్సు 74కు పైమాటే. ఈ ఏడాది సెప్టెంబర్ 17వ తేదీన 75వ పుట్టినరోజును జరుపుకోనున్నారు ప్రధాని మోదీ.ఈ పరిస్థితుల మధ్య ఇప్పుడు తాజాగా ఆర్ఎస్ఎస్ అధినేత.. ఈ 75 సంవత్సరాల నిబంధనను తెర మీదికి తీసుకుని రావడం ప్రాధాన్యతను సంతరిం చుకుంది. ఈ నిబంధన ప్రధాని మోదీకి వర్తిస్తుందా? లేదా అనేది చర్చనీయాంశమైంది. మోహన్ భగవత్ వ్యాఖ్యలను ఆధారంగా కాంగ్రెస్ నాయకులు ఘాటు విమర్శలకు దిగుతున్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయ కులు జైరామ్ రమేష్, పవన్ ఖేరా, శివసేన (ఉద్ధవ్ థాకరే) నాయకుడు సంజయ్ రౌత్ తో పాటు, బీజేపీకే చెందిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారి భిన్నాభిప్రాయాలు ఈ చర్చను మరింత తీవ్రతరం చేశాయి. భగవత్ వ్యాఖ్యలు మోదీ రాజకీయ భవిష్యత్తుపై కొత్త సందేహాలను లేవనెత్తాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.యూత్ ఇన్ పాలిటిక్స్ అధ్యయనం ప్రకారం- లోక్‌సభ సభ్యుల సగటు వయసు 63 సంవత్సరాలు. 35 ఏళ్లలోపు నాయకులు ఆరు శాతం మాత్రమే ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, యువ నాయక త్వానికి అవకాశం కల్పించాలనే భగవత్ సూచించారు. రాజకీయాల వైపు యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఏపీ లిక్కర్ కేసులో మరోసారి విజయసాయిరెడ్డికి పిలుపు

అమరావతి : ఏపీ లిక్కర్ కేసులో మరోసారి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి పిలుపు వచ్చింది. రేపు విచారణకు హాజరు కావాలంటూ సిట్ నోటీసులు జారీ చేసింది. ఉదయం 10 గంటలకు రావాలని నోటీసుల్లో పేర్కొంది సిట్. ఏప్రిల్ 18న ఇప్పటికే ఒకసారి విచారణకు హాజరయ్యారు విజయసాయిరెడ్డి. గత విచారణ టైమ్‌లో విజయసాయి సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ అక్రమాల్లో ప్రధాన సూత్రధారి కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అంటూ ఆనాడు ఆయన ఆరోపించారు. తన సమక్షంలోనే మూడుసార్లు మద్యం పాలసీపై సిట్టింగులు జరిగాయని.. కానీ, ఈ పాలసీతో తనకు సంబంధం లేదంటూ చెప్పుకొచ్చారు. సూత్రధారులు, పాత్రధారులు, బిగ్ బాస్ అంటూ విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు.ఇప్పుడు, రెండోసారి సిట్ నోటీసులు ఇవ్వడం సంచలనంగా మారింది. అయితే, ఈసారి ఎలాంటి కీలక విషయాలు బయటపెడతారోనన్న ఉత్కంఠ నెలకొంది.ఏపీ మద్యం కేసులో సిట్ అధికారులు దర్యాప్తు వేగవంతం చేసే కొద్దీ కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే 11 మందిని అరెస్ట్ చేశారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇద్దరు అనుచరులను ఇటీవల సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. లిక్కర్ కేసులో ఏ35, ఏ36గా ఉన్న బాలాజీకుమార్‌యాదవ్, యద్దాల నవీన్ అనే ఇద్దరు వ్యక్తులను మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ కేసు నమోదు తర్వాత ఇద్దరు పరారీలో ఉండడంతో సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పట్టుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని ఇండోర్ నుంచి విజయవాడకు తరలించారు. లిక్కర్ అక్రమాల డబ్బు తరలింపులో ఇద్దరి పాత్ర ఉన్నట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు. దాంతో.. లిక్కర్ కేసులో అరెస్ట్‌ల సంఖ్య 11కు చేరింది.



అదేసమయంలో ఎన్నికల టైమ్‌లో తెలంగాణ నుంచి ఏపీకి భారీగా డబ్బులు తరలించారని బాలాజీకుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు.. ఇదే కేసులో ఎ39గా ఉన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఎసిబి కోర్టులో చుక్కెదురు అయింది. మోహిత్‌రెడ్డి ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేసింది. లిక్కర్ కేసులో విచారణకు హాజరు కావాలని మోహిత్‌రెడ్డికి ఇప్పటికే సిట్ నోటీసులు చేసింది. ఈ క్రమంలోనే.. ఏసీబీ కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది. ఇక.. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్ట్ తర్వాత మోహిత్‌రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు. మొత్తంగా.. ఒకవైపు దర్యాప్తు వేగవంతం.. అరెస్ట్‌లు.. మరోవైపు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతించడం.. మోహిత్‌రెడ్డి బెయిల్ పిటిషన్లు తిరస్కరించడం.. తాజాగా విజయసాయిరెడ్డికి మరోసారి నోటీసులు పంపించడం ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది.

# భారతదేశంలోని ఈ రైల్వేస్టేషన్ నుండి మీరు నిమిషాల్లో విదేశాలకు వెళ్లొచ్చు..



అమరావతి : ప్రపంచంలోని పెద్ద రైల్వే నెట్‌వర్క్ ఉన్న దేశాల్లో మన భారతదేశం కూడా ఒకటి. సుదూర ప్రయాణాలకు రైలు అత్యంత చౌకైన, అందరికీ అందుబాటులో ఉండే రవాణా సాధనం. ఇండియన్ రైల్వేస్ మన దేశంలోని అన్ని ప్రాంతాలకు ట్రైన్ కనెక్టివిటీ కలిగి ఉంది. జంక్షన్లు, జోన్లుగా విభజించి రైల్వే సేవలను దేశ వ్యాప్తంగా విస్తరిస్తోంది. భారతీయ రైల్వేలు లగ్జరీ, సూపర్‌ఫాస్ట్ రైళ్ల సంఖ్యను నిరంతరం పెంచుతున్నాయి. అయితే మన దేశంలోని కొన్ని రైల్వే స్టేషన్లు, ఇతర దేశాల బోర్డర్లను భారత్‌కు కనెక్ట్ చేస్తున్నాయి. ఈ స్టేషన్ల నుంచి విదేశాలకు వెళ్లడం చాలా సింపుల్. అత్యంత ఈజీ కూడా. మన దేశంలోని ఒక రైల్వే స్టేషన్ నుండి మీరు నిమిషాల్లో విదేశాలకు వెళ్ళవచ్చు. అలాంటి రైల్వే స్టేషన్ పేరు, ప్రత్యేకతలేంటో ఇక్కడ తెలుసుకుందాం మన దేశం నుండి విదేశాలకు కాలినడకన వెళ్లగలిగే అటువంటి రైల్వే స్టేషన్ ఒకటి ఉంది. ఈ స్టేషన్‌ను దేశంలోని చివరి స్టేషన్ అని కూడా పిలుస్తారు. ఇది జోగ్బాని రైల్వే స్టేషన్ (బీహార్ - నేపాల్) బీహార్‌లోని అరారియా జిల్లాలో ఉన్న జోగ్బాని రైల్వే స్టేషన్.. నేపాల్‌లోని బిరాత్‌నగర్‌కు కనెక్ట్ అవుతుంది. ఈ స్టేషన్ నుంచి ట్రావెలర్స్ ప్రయాణాలు చేయవచ్చు, సరుకు రవాణా కూడా జరుగుతుంది. జోగ్బాని రైల్వే స్టేషన్ ఇండో-నేపాల్ కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలకు కీలకంగా నిలుస్తోంది. ఈ భారతీయ స్టేషన్ నుండి నేపాల్ వెళ్ళడానికి వీసా లేదా పాస్‌పోర్ట్ అవసరం లేదు.

# భారతదేశంలో ప్రవహించే మృత్యునది..! ఈ పేరు ఎలా వచ్చిందంటే..



అమరావతి : ష్యోక్ నది సింధు నదికి ఉపనది. ఇది భారతదేశంలోని ఉత్తర లడఖ్ నుండి పాకిస్తాన్‌లోని గిల్గిట్-బాల్టిస్తాన్ వరకు కొండలు, బండరాళ్లతో కూడిన కఠినమైన భూభాగాల గుండా ప్రవహిస్తుంది. దాదాపు 550 కిలోమీటర్లు లేదా 340 మైళ్ల పొడవున్న దీనిని మృత్యు నది అని కూడా పిలుస్తారు. అయితే, ప్రజలకు జీవనాధారంలాంటి నదులను దేవతలు, దేవుళ్లుగా పిలుస్తారు.. కానీ, ఈ ష్యోక్ నదిని మృత్యు నది అని ఎందుకు పిలుస్తారు.? ఈ పేరు వెనుక కథ ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.'ష్యోక్' అనే పేరు టిబెటన్ పదాలైన 'షగ్' (కంకర), 'గ్యోగ్' (ఒడ్డు) నుండి ఉద్భవించింది. దీని అర్థం నది పొంగి ప్రవహించినప్పుడు కాలానుగుణంగా వదిలివేసే పెద్ద కంకర రాళ్లు. అయితే, అదే నదిని యార్కండిలో 'మృత్యు నది' అని పిలుస్తారు. సియాచిన్ హిమానీనదంలోని రిమో హిమానీనదం నుండి ఉద్భవించే ష్యోక్ నది, లడఖ్‌లోని ఎత్తైన ఎడారులు, పర్వత శ్రేణుల గుండా ప్రవహిస్తుంది. ఈ నదికి ఒక ప్రత్యేకమైన మార్గం ఉంది. ఇది దాని మునుపటి మార్గంకు సమాంతరంగా ఆగ్నేయంగా ప్రవహించి వాయువ్యంగా మారుతుంది. కఠినమైన మార్గం, వాతావరణం కఠినత్వంతో కలిపి, నదిని దాటడం ప్రమాదకరంగా చేస్తుంది.ఒకప్పుడు కఠినమైన శీతాకాలంలో యార్కండ్ నుండి లేహ్‌కు ప్రయాణించే మధ్య ఆసియా వ్యాపారులు ష్యోక్ నది ప్రమాదకరమైన జలాలను దాటడానికి సాహసించాల్సి వచ్చింది. నదీ ప్రవాహం బలంగా, మంచుతో నిండి ఉండటం వల్ల నదిని దాటుతున్నప్పుడు చాలా మంది మరణించారట. అందువల్లే ఈ నదికి మృత్యునది అని పేరు వచ్చిందని చెబుతుంటారు. ప్రమాదాలు ఉన్నప్పటికీ, ష్యోక్ నది దాని ఒడ్డున నివసించే సమాజాలకు మంచినీటికి కీలకమైన వనరుగా ఉంది. నదినీరు ఎంతో స్వచ్ఛంగా, చుట్టూ అందమైన, అద్భుతమైన దృశ్యాలు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, సాహస ప్రియులను ఆకర్షిస్తాయి.ష్యోక్ లోయ నుబ్రా లోయకు సమీపంలో ఉంది. ట్రెక్కింగ్ ప్రియులను ఎక్కువగా ఆకర్షిస్తుంది. మృత్యు నది ప్రాముఖ్యత దాని చారిత్రక, భౌగోళిక అంశాలకు మించి, స్థానిక పర్యావరణ వ్యవస్థ దానిపై ఆధారపడిన ప్రజల జీవనోపాధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఏదిఏమైనప్పటికీ ష్యోక్ నది ముద్దుపేరు మృత్యు నద పురాతన వ్యాపారులు ఎదుర్కొన్న సవాళ్లకు, ఈ ప్రాంతంలోని కఠినమైన పరిస్థితులకు నిదర్శనం. ఈ పేరు ప్రమాద భావనను రేకెత్తించినప్పటికీ, ఆ లోయను నివాసంగా మార్చుకున్న వారి జీవితాల్లో నది అందం, ప్రాముఖ్యతను కలిగి ఉంది. ష్యోక్ నది చరిత్ర, భౌగోళిక శాస్త్రాన్ని అర్థం చేసుకోవడం వల్ల ప్రకృతి శక్తులకు వ్యతిరేకంగా మనుగడ సాగించగల మానవ స్ఫూర్తి గురించి ఆలోచించడం మరింత ఆకట్టుకుంటుంది

# ఇందిరా క్యాంటీన్లలో ఇకపై పొద్దున టిఫిన్స్..

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్‌లో పేదల ఆకలి తీరుస్తున్న ఐదురూపాయల భోజన కేంద్రాల్లో ఇక నుంచి ఉదయం అల్పాహారం, మిల్లెట్ టిఫిన్స్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు ఇందిరా క్యాంటీన్లుగా మార్చనున్నారు. ఈ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం టిఫిన్ కూడా అందించనున్నారు. ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం మాత్రమే అందిస్తుండగా.. దాంతో పాటు ఉదయం పూట టిఫిన్స్ అందించేందుకు జీహెచ్ఎంసీ ప్రణాళికలు రూపొందించింది. క్యాంటీన్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రతి క్యాంటీన్ లో కూర్చొని తినే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు.నగరంలోని నిరు పేదలకు తక్కువ ధరలో భోజనం అందుబాటులో ఉండేలా 2013లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రూ.5 భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. మొదటగా నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ప్రారంభించి క్రమంగా నగరమంతా విస్తరింపజేశారు. రైల్వే స్టేషన్లు, ఆస్పత్రులు, అడ్డాకూలీలు ఉండే ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నగరంలో 150 కేంద్రాల్లో ప్రతీ రోజూ సుమారు సుమారు 30వేల మంది భోజనం చేస్తున్నారు. రూ.5 భోజనంలో 400 గ్రాముల రైస్, సాంబారు 120 గ్రాములు, సబ్జీ 100గ్రాములు, పికిల్ 15గ్రామలు అందిస్తున్నారు. ఒక్కో భోజనానికి రూ.27.63 ఖర్చు చేస్తున్నారు. దీనిలో రూ.5 లబ్దిదారులు చెల్లిస్తుండగా మిగిలిన రూ.24.83లను జీహెచ్ఎంసీ చెల్లిస్తోంది. ఈ పథకానికి ప్రతీ ఏటా జీహెచ్ఎంసీ సుమారు రూ. 15 కోట్లు ఖర్చు చేస్తోంది.అయితే ఇటీవల మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జీహెచ్ఎంసీ4వ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందిరా క్యాంటీన్లలో ఇక నుంచి టిఫిన్స్, మిల్లెట్ టిఫిన్స్ కూడా అందించనున్నారు. ఉదయం టిఫిన్లలో ఇడ్లీ, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ, మిల్లెట్ ఉప్మా, మైసూర్ బజ్జీ, పూరీలు, పొంగల్ వంటిని అందించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. టిఫిన్‌ను కూడా ప్రజలకు రూ.5లకే అందించాలని బల్దియా నిర్ణయించింది. ప్రతి ఇందిరా క్యాంటీన్ కు నల్లా కనెక్షన్, కరెంట్, డ్రెయినేజీ కనెక్షన్లను సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# పొలాల్లో పడి ఉన్న రెండేళ్ల బాలుడు..! స్థానికులు దగ్గరికెళ్లి చూడగా..



అమరావతి : ముక్కుపచ్చలారనేలేదు.. ఆ తల్లి అచ్చట, ముచ్చట తీరనేలేదు.. పొత్తిళ్ళల్లో ఒదిగిపోయిన ఆ ముద్దు నవ్వుల మోము వెచ్చని శ్వాస ఇంకా వీడనే లేదు.. ఇంతలో కాళ్ళ కింద భూమి కదిలిపోయి అమాంతం భూమిలో కూరుకుపోయినట్టు అయింది ఆ కన్నతల్లికి.. రెండు రోజులుగా కనిపించకుండా పోయిన రెండున్నరేళ్ళ బాలుడ్ని వెతుకుతూ తల్లడిల్లుతున్న ఆ మాతృమూర్తికి గర్భశోకం అశనిపాతంలా తాకింది.. అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళి అక్షరాలు నేర్చుకుంటానని బుడిబుడి అడుగులతో వెళ్ళిన బాలుడు ఊరి శివారులో శవమై కనిపించడంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు.. చిన్నారి కోసం గుండెలవిశేలా రోదిస్తున్నారు.. ప్రకాశంజిల్లాలో రెండు రోజుల క్రితం అదృశ్యమైన రెండున్నరేళ్ళ బాలుడి ఉదంతం విషాదంగా ముగిసింది.ప్రకాశంజిల్లా కంభం మండలం లింగోజి పల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. రెండు రోజుల క్రితం అంగన్వాడి కేంద్రానికి వెళ్లి అదృశ్యమైన మూడేళ్ళ బాలుడు లక్షిత్ గ్రామ శివారులో శవమైతేలాడు. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పొలాలలో బాలుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రెండు రోజుల క్రితం అదృశ్యమైన బాలుడి కోసం 10 పోలీసు బృందాలు గాలించగా చివరకు బాలుడి మృతదేహం లభించింది. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బాలుడిని హత్య చేసి అక్కడ పడవేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. బాలుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**రెండురోజుల క్రితం అదృశ్యం**

రెండున్నరేళ్ళ బాలుడు లక్షిత్ ఈ నెల 8వ తేదిన అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళి తిరిగిరాలేదు. బాలుడి ఆచూకీ కోసం తల్లిదండ్రులు, గ్రామస్థులు ఊరంతా గాలించారు.. తల్లిదండ్రులు శ్రీను, సురేఖలు కన్నీరుమున్నీరుగా విలపిస్తూనే చుట్టుపక్కల గ్రామాల్లో వెతికారు. అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు రెండు రోజులు తీవ్రంగా గాలించినా ఆచూకీ లభించలేదు. బాలుడి అదృశ్యంపై గ్రామంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు విచారించారు. అనంతరం బృందాలుగా పోలీసులు విడిపోయి లింగోజీపల్లితో పాటు సూరేపల్లి, ఎల్.కోట, మార్కాపురం, తర్లుపాడు, గిద్దలూరు, పొదిలి, బేస్తవారపేట ప్రాంతాల్లో గాలించారు. బాలుడి ఫొటోలు, వివరాలను ముద్రించిన కరపత్రాలను రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో అంటించారు. రెండో రోజు 9వ తేదిన గ్రామ సమీపంలోని నల్లవాగు దగ్గర బాలుడు లక్షిత్ చెప్పులు కనిపించడంతో ఎవరైనా అపహరించారా అన్న కోణంలోనూ ఆరా తీశారు. డ్రోన్ సాయంతో అన్వేషించినా బాలుడి వివరాలు తెలియకపోవడంతో పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి 8వ తేది వచ్చిన బాలుడు ఎప్పటిలాగే ఆడుకున్నాడని, ఆ తరువాత ఇంటికి బయలుదేరి చేరకపోవడంతో తల్లిదండ్రులు విచారించారని అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది చెబుతున్నారు.

**విషాదంగా మారిన అదృశ్యం..**

కంభం మండలం లింగోజిపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం అదృశ్యమైన రెండున్నరేళ్ళ బాలుడు లక్షిత్ ఉదంతం విషాదాంతంగా ముగిసింది. డాగ్ స్క్వాడ్ క్లూస్ టీంలను రంగంలోకి దించి పోలీసులు విచారణ చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. గ్రామానికి అతి సమీపంలో బాలుడి చెప్పులు లభించగా బాలుడిని ఎవరో కిడ్నాప్ చేసి ఉండవచ్చుని పోలీసులు తొలుత అనుమాన వ్యక్తం చేశారు. 10వ తేది తెల్లవారుజామున సూరే పల్లి సమీపంలోని పొలాలలో బాలుడి మృతదేహం కనిపించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ఆధారంగా వివరాలు సేకరించేందుకు ప్రయత్నించారు. డాగ్ స్క్వాడ్ తో గాలించారు. బాలుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవు. ఎవరైనా ఎత్తుకెళ్ళి చంపేశారా అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.. మరోవైపు ఎవరైనా గ్రామంలో బాలుడి కుటుంబంపై కక్షకట్టి చంపి ఊరికి దూరంగా పారేశారా అన్న కోణంలో కూడా పోలీసులు విచారిస్తున్నారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు కంభం సిఐ మల్లికార్జున తెలిపారు. ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు లభించలేదని అన్నారు. బాలుడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం లభించిన ఆధారాలను బట్టి కేసు వివరాలు అందిస్తామని సిఐ తెలిపారు.

# Aging dams: India's struggle to manage flood risks in a changing climate

The monsoon season has now enveloped the entire subcontinent. While intense and prolonged heatwaves threatened human lives before the rains, the country is now grappling with a different set of challenges-erratic and heavy rainfall, both driven by climate change. These unpredictable downpours are making the management of large dams and reservoirs increasingly difficult in India.Reports from Himachal Pradesh have confirmed damage to the Patikari Hydroelectric Project (HEP) and the Jiwa Small HEP due to cloudbursts. In Kangra district, several workers from the under-construction Indira Priyadarshini Hydel Project went missing after a flash flood struck the site on June 25. In southern India, dams remain on high alert as heavy rains persist across the region. Thirteen shutters of the Mullaperiyar Dam were opened to release water into the Periyar River, with the water level approaching full capacity. The situation is likely to deteriorate further in the coming months, potentially leading to rain-related disasters.In October 2023, a sudden calamity in Sikkim became a pivotal moment in the discourse on dam safety and climate change. A Glacial Lake Outburst Flood (GLOF) from South Lhonak Lake triggered devastation at the 1,200MW Teesta 3 hydropower project in Chungthang, claiming 42 lives and affecting 88,000 people throughout the Teesta basin. This tragedy ignited urgent discussions about the management, safety, and long-term sustainability of dams across India.India ranks as the third-largest dam-owning country in the world, following China and the United States. According to the National Register of Large Dams 2023, the country has over 6,200 large dams. Of these, around 70 per cent are more than 25 years old, 1,034 are between 50 and 100 years old, and 234 are over a century old. Recent inspections have revealed that two dams have critical defects that could lead to failure, while 183 others have issues requiring urgent intervention.Although India's dam safety standards are on par with those of developed countries, there have been several notable cases of dam failures and poor maintenance. Passed as a response to deficient surveillance and maintenance, India came up with the Dam Safety Act in 2021 for "proper surveillance, inspection, operation and maintenance of selected dams to prevent dam failures and ensure their safe functioning". It gave way to the formation of a National Committee on Dam Safety to oversee dam safety policies and regulations, a National Dam Safety Authority to look into implementation issues involving States, a State Committee on Dam Safety (SCDS) and State Dam Safety Organisation (SDSO). The law also calls for comprehensive safety reviews of all dams by an independent panel of experts, besides making it compulsory for the dam owners to take time-bound safety actions.Crucially, the Act mandates the implementation of emergency action plans and early warning systems (EWS) — measures that were missing at the Sikkim hydroelectric project.



Former Union Power Minister RK Singh publicly acknowledged that the presence of an EWS could have significantly reduced the damage to the Teesta II dam at Chungthang. Similarly, an investigation into the 2014 Beas River tragedy — where 24 students from Andhra Pradesh were swept away by the sudden release of 450 cumecs of water — highlighted the lack of an EWS at the Larji Dam in Himachal Pradesh. The report cited "a complete disconnect between the generation engineering team and barrage staff" as one of the primary causes of the incident. The incident was cited by Himachal Pradesh chief secretary Prabodh Saxena in 2023 when he pitched for stringent action against dam authorities for failing to fulfil their duties. Saxena had pointed out that though a part of the devastation is bound to be natural, the responsibility of the dam authorities must also be fixed for failing to comply with the laws."It is time to send notices and not letters or reminders," the chief secretary had told the officers, attributing the damage to negligence in adhering to dam safety checks as per the Dam Safety Act 2021. In January this year, the Supreme Court expressed dissatisfaction with the slow implementation of the Dam Safety Act. During a hearing on the Mullaperiyar Dam case, the Apex Court criticised the executive for failing to act promptly, stating that it had yet to "rise from its slumber" despite the Act being passed by Parliament. The court also rebuked the central Government for its delay in establishing the National Committee on Dam Safety, which was legally required to be formed within 60 days of the Act taking effect.The slow pace of early warning system (EWS) installations has become a growing concern as well. Since the Dam Safety Act was passed, less than 4 per cent of large dams have been equipped with EWS. Questions are also being raised about the adequacy of manpower to effectively implement the Act. Following the establishment of the National Dam Safety Authority (NDSA), over 200 officials from the Central Water Commission (CWC) were reassigned to the NDSA secretariat and given additional responsibilities. This shift has impacted the functioning of the CWC, which plays a vital role in overseeing the control, conservation, and management of India's water resources.Experts believe that the Dam Safety Act holds significant potential to address existing gaps, provided it is implemented without delay. The World Bank, a key funding partner in India's ambitious Dam Rehabilitation and Improvement Project (DRIP), has highlighted the growing challenges posed by erratic rainfall patterns and their impact on dam safety.Under DRIP Phases II and III, and with financial support from both the World Bank and the Asian Infrastructure Investment Bank, India plans to rehabilitate 736 dams across 19 states over 10 years, with a total budget allocation of `10,211 crore. However, positive outcomes can be realised promptly only when political will, bureaucratic efficiency, financial prudence, and institutional capacity align and work together in harmony. Additionally, investments must prioritise technologies that are affordable, socially and culturally appropriate, and environmentally sustainable.The season of heightened flood fears has arrived once again. With the Dam Safety Act in force since 2021, the Government's responsibility and accountability for preventing such disasters have become even more pronounced.Making data public and ensuring that standard operating procedures are robust and accessible to people may be a good starting point to achieve the objectives.


# Reviving India's Ancient Travel Legacy

Today, with rising environmental consciousness and expanding highway networks, eco-tourism along national and state highways is emerging as a promising frontier — melding nature conservation, cultural heritage, and rural prosperityHistorically, travel tourism in India is 2,500 years old, dating back to the creation of urban settlements by the Indus Valley Civilisation. During the medieval period, food dhabas (eateries) known as sarais were the main harbinger of intercultural food and travel tourism along the Grand Trunk Road, which was the main artery for trade at the time.However, modern tourism in India started after Independence when the Tourist Traffic Committee was set up in 1948, which recommended ways to promote tourism in the country. Tourism is the most important driving force of the economy in both developed and developing nations. To regulate tourist behaviour, the concept of eco-tourism has now become the hallmark of clean and nature-friendly tourism.Late Ignatius Amaduwa Atigbi was one of the key figures in planning global tourism, and is recognised as the 'Father of World Tourism Day' since 1979, when the United Nations World Tourism Organisation accepted his proposal to celebrate 27 September as World Tourism Day.Tourism in India has been steadily becoming a key driver of the country's economic growth. Tourism directly contributes 2.78 per cent to GDP, and if we add the indirect contribution, it adds up to 5.82 per cent. Not only that, tourism contributes to around 8 per cent of direct and indirect employment. In 2024, people spent `21 trillion on tourism and created 46 million jobs, with projections to reach `35 trillion by 2025.As tourism grows, more emphasis is being laid on eco-tourism — both for environmental reasons and to promote the sustainable use of the country's diverse landscapes and natural features. One of the emerging opportunities for eco-tourism lies along national and state highways, which pass through varied landscapes.Over the last 10 years, the national highways network has grown by 60 per cent — from 91,287 km in 2014 to 146,955 km in 2024 — offering tremendous economic opportunity.All over the world, especially in European countries and the United States, highway motels and resorts are the backbone of tourism and, by extension, the economy. It is worthwhile to examine successful examples of highway tourism initiated by forest departments, which not only spread messages of conservation but also show how natural beauty can enhance the travel experience and generate wealth in the hinterlands. One such iconic example is Cheetal Grand, located around 100 km from Delhi on the Delhi–Dehradun highway, situated on the outskirts of Khatauli town in Muzaffarnagar district, Uttar Pradesh. The Divisional Forest Officer overseeing Muzaffarnagar district established a highway eco-tourism eatery in 1974 in Khatauli with the help of Mr NM Khan, an experienced food expert.He founded the Cheetal Deer Park Restaurant beside the Upper Ganga Canal, offering visitors a unique experience of dining amidst wildlife enclosures. With the dedication of Mr Khan and the high quality of food, excellent staff behaviour, and an ambience set in sylvan surroundings — with the support of his sons — Cheetal grew by leaps and bounds.Gradually, the owner estab-



lished Cheetal Grand at National Highway 58, where they had a larger space to attract nature lovers by creating a mini-zoo, especially featuring birds from around the world.It was superbly maintained by Mr Urooj Nisar, the Managing Director of Cheetal Motels. It is now a world-class restaurant, known for the brand value of its food and natural ambience. When the highway route shifted, the restaurant reopened near the Khatauli bypass and continues to draw massive footfall. The puffy omelette, pakoras, toasts, and sandwiches are particularly popular, not to mention the mouth-watering rajma-chawal. Around 40 per cent of visitors come specifically for these items. Local entrepreneurs also sell their handmade crafts here — like Khurja pottery — making it an international-standard success story in roadside eco-tourism.However, the present facility does not quite match the previous one, which was on a larger plot in Khatauli and had more cultural appeal. Due to increased traffic to Dehradun and Mussoorie, the newer site is often crowded.Yet, it still reflects civilisational values in its management, staff selection, and the quality and variety of food. If Indian entrepreneurs wish to replicate this model, Cheetal Grand is an excellent example to follow. Several similar spots are emerging across the country, but they need scaling up and better integration of India's civilisational ethos. Smile Stone, another elegant small restaurant, located 90 km from Pune and 20 km from Ahmednagar, offers a variety of cuisines and is a favourite with travellers. Punjabi dhabas also serve some of the best roadside food, although many still need improvements in hygiene and cleanliness to become true brand experiences.A few — like Amrik Sukhdev Dhaba on the Delhi–Chandigarh highway, Puran Singh ka Dhaba in Ambala, and Haveli on the Jalandhar–Ludhiana highway — attract many tourists with their North Indian offerings and charming ambience. Likewise, Saravana Bhavan, the South Indian restaurant chain, is now a pan-Indian phenomenon offering excellent South Indian fare. The future of wealth creation in rural and semi-rural areas lies in landscape eco-tourism along highways, offering both employment opportunities and relaxation for the middle class looking to escape the urban cacophony and pollution.The Government of India should establish an Eco-Development Board to plan not just forest-based eco-tourism, but also a structured framework for highway landscape management. A national and state-level structure is vital to meet climate goals. The new tourism policy should mandate that highway restaurants reserve space to showcase local cultural traditions, tree species, handicrafts, small-scale industrial products, tribal arts, medicines, and other artisan items. There is an urgent need to broaden the economic ecosystem — and highway eco-tourism may be the catalyst that propels India closer to its goal of becoming a developed nation.

# Bihar Voter ID Blunder: Woman Receives Card with CM Nitish Kumar's Photo Instead of Her Own




A strange incident has surfaced in Bihar during the ongoing Special Intensive Revision (SIR) of the electoral rolls by the Election Commission of India (ECI). As part of this pre-election exercise ahead of the upcoming Bihar Assembly Elections 2025, voter lists are being updated across the state. However, one case in Madhepura district has sparked widespread attention and raised serious concerns.A woman's voter ID card, issued as part of the ECI's revision process, has gone viral - not for incorrect personal details, but because it bears a photograph of Bihar Chief Minister Nitish Kumar instead of her own.Bihar Voter ID Blunder Woman Receives Card with CM Nitish Kumar s Photo Instead of Her OwnThe incident came to light on Wednesday during the Bihar Bandh, when Chandan Kumar, a resident of Jaypal Patti in the Madhepura municipal area, revealed the error to the media. Kumar said his wife, Abhilasha Kumari, received her voter ID around two and a half months ago through the local post office. While all the information on the card - including name, age, and address - was correct, the photograph on the card appeared to be that of CM Nitish Kumar.Speaking to reporters, Kumar added that he immediately reported the issue to the local Booth Level Officer (BLO). However, instead of action, he was allegedly told to keep the matter under wraps and not raise it publicly."This is a serious error. A Chief Minister's photo appearing on a woman's voter ID is not just a mistake - it's gross negligence," Kumar said, adding that such lapses undermine the credibility of the voter registration process.The incident has triggered widespread discussions on social media and among political circles. Many have questioned the quality control mechanisms in place during the voter ID issuance process and raised concerns about possible lapses in data handling.As the state heads toward elections, the Election Commission has come under the spotlight for ensuring transparency, accuracy, and public trust in its electoral roll revision process.

# Baloch Militants Kill 9 Passengers From Punjab In Balochistan

Baloch insurgents shot and killed nine passengers from Punjab after offloading them from passenger buses in Pakistan's restive Balochistan province, authorities said on Friday.The incident took place late on Thursday on the national highway in the Sur-Dakai area of Zhob district, said Assistant Commissioner Zhob Naveed Alam. The armed insurgents stopped two Punjab-bound buses and checked the ID cards of travellers before offloading nine passengers and shooting them dead."Nine people abducted from both coaches have been killed, and their bodies have been recovered," Alam said, adding that all nine belonged to different parts of the Punjab province.The Balochistan Liberation Front (BLF), a banned outfit known for attacking the security forces, claimed responsibility for the gruesome murders. "We have moved the nine bodies to the hospital for post-mortem and burial procedures," Alam said.Security forces suspended traffic on the highway and began a large-scale search operation to locate the perpetrators. Condemning the killing of nine passengers, Balochistan Chief Minister Mir Sarfaraz Bugti said that the killing of innocents based on identity is an "unforgivable crime"."The terrorists have proven that they are not human beings, but cowardly beasts. The blood of innocents will not go in vain on the soil of Balochistan. The state will not allow these murderers to hide even underground," he said.Interior Minister Mohsin Naqvi condemned the incident and said terrorists have shown the worst barbarity by targeting innocent people. This is not the first time that insurgents have targeted people belonging to the Punjab province and passenger buses plying on different highways in Balochistan.Meanwhile, insurgents also carried out three other terrorist attacks in Quetta, Loralai and Mastung, but a spokesperson for the Balochistan government Shahid Rind claimed security forces repulsed these attacks.Unconfirmed reports in the Balochistan media claimed that insurgents had struck at several places in the province during the night and engaged security forces by attacking check posts, government installations, police stations, banks, and communication towers.While Rind confirmed the attacks, he said there were no reports of casualties in any of them. Bordering Iran and Afghanistan, Balochistan is home to a long-running violent insurgency.Baloch insurgent groups frequently carry out attacks targeting security personnel, government projects and the USD 60 billion China-Pakistan Economic Corridor (CPEC) projects in this oil and mineral-rich province.In March, five people working on long body trailers were shot dead in the Kalmat area near Gwadar port, while in February, insurgents offloaded seven passengers belonging to the Punjab province and killed them on the spot in the Barkhan area.

# No Discussion On Leadership Change: Siddaramaiah Dismisses Speculation Of Reshuffle In Karnataka

Karnataka Chief Minister Siddaramaiah on Thursday dismissed speculation that he might be deposed. He asserted that the Congress national general secretary in charge of Karnataka, Randeep Singh Surjewala, has categorically ruled out any such move."Surjewala has clearly said there is no change in the leadership. The leadership issue is not in the discussion. When he said this, why is there speculation? He is in charge of Karnataka, and when he has said there should not be any speculation, the media is still speculating. There is no discussion about this within the party," Siddaramaiah told reporters here.The chief minister said that the party high command's decision would be final and binding. "We agreed to it and conveyed the same multiple times." On questions about a potential power-sharing arrangement, Siddaramaiah said, "It is natural to raise such issues when the government is completing two and a half years, but it does not mean such an agreement was there. If such an agreement existed, I would not have said recently that I will be the CM for five years."He also wondered why there was any such rumour while he was still in the post. "Is the CM post vacant now? Then why is there such speculation? If someone shares a personal opinion, can that be the party's decision? Kharge and Rahul Gandhi should talk about this," he said.Siddaramaiah said Congress leader Rahul Gandhi had not invited him for any discussion on the matter, but he was due to meet Surjewala in the evening. On a cabinet reshuffle, he said, "No discussion has been done on the change of leadership and cabinet reshuffle. No discussion has taken place. DK Shivakumar (the deputy chief minister) himself said there is no vacancy for the CM post."Siddaramaiah defended his government's policies, stating, "The government has taken decisions after much discussion on programmes that can uplift the downtrodden."

# 'Show Me One Photograph': NSA Ajit Doval Slams Foreign Media On Claims Of Damages To India

National Security Advisor Ajit Doval on Friday slammed foreign media for falsely reporting about Pakistan causing damage to India during the Operation Sindoor.Speaking on Operation Sindoor, at IIT Madras, NSA Ajit Doval said, "Foreign press said that Pakistan did that and this...You tell me one photograph, one image, which shows any damage to any Indian (structure), even a glass pane having been broken."e-Khata Alert: Bengaluru Property Owners Told to Apply Without Delay, to Receive Documents Door-to-Door  He said that the satellite pictures showed the capabilities of the Indian army. Doval explained, "They wrote these things and put out things...The images only showed 13 air bases in Pakistan before and after 10th May, whether it was in Sargodha, Rahim Yar Khan, Chaklala...I am only telling you what the foreign media put out on the basis of images...We are capable of doing that (damage to Pakistani air bases)..."Following the Pahalgam terrorist attack on April 22, India launched Operation Sindoor, striking nine terror infrastructure sites in Pakistan and in the Pakistan-occupied-Kashmir on May 7. In response, Pakistan tried to attack the border regions but India successfully neutralised drone, and missile attacks.India targeted runways, hangars, command and control centres, radar bases, missile sites and weapon storage areas. New Delhi also struck Pakistani military bases at Rafiqui, Murid, Rahim Yar Khan, Sukkur and Chunian while causing damage to the air bases in Skardu, Bholari, Jacobabad and Sargodha.NSA Ajit Doval stressed that technological self-reliance is a strategic imperative for India, announcing that the nation will fully indigenize its communication sys-




tems to protect security and data. He identified emerging technologies like Artificial Intelligence (AI) as "game-changers" in building national resilience.In a powerful appeal, Doval urged the youth to draw strength from their ancestors who endured a "thousand years" of hardship to keep India's civilization alive. His remarks underscore the government's continued push for indigenous innovation under the Aatmanirbhar Bharat initiative, particularly in sensitive sectors.

# Forbes List: Who Is Richest Indian Origin Billionaires In USA?

The Indian immigration population in the United States has been on a rise for a long time now. And here's a look at the list of the best earning immigrants in the United States.Forbes has released its 2025 list of the richest immigrants in the U.S., and Indian-origin billionaires have topped the chart. India now leads with 12 foreign-born billionaires living in the U.S., overtaking Israel.These 12 Indian-origin individuals are part of 125 immigrant billionaires in the U.S. who together hold a combined wealth of $1.3 trillion around 18% of the total U.S. billionaire wealth.Cybersecurity entrepreneur Jay Chaudhry, founder of Zscaler, is the richest Indian-origin immigrant in the




U.S. with a net worth of around $17.9 billion. He ranks among the top 10 richest immigrants overall in the U.S.

Other notable names include:

Vinod Khosla (Sun Microsystems co-founder) – $9.2B

Rakesh Gangwal (co-founder of IndiGo airlines) – $6.6B

Romesh Wadhwani (tech entrepreneur) – $5B

Rajiv Jain (finance) – $4.8B

Karthik Ram Shriram (early Google investor) – $3B

Nikesh Arora (CEO, Palo Alto Networks) – $1.4B

Sundar Pichai (CEO, Alphabet) – $1.1B


Satya Nadella (CEO, Microsoft) – $1.1B

Neerja Sethi (IT businesswoman) – $1B

This achievement highlights the massive contribution of Indian immigrants in sectors like technology, finance, aviation, and cybersecurity, and their growing influence in the American business world.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# భారత వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్!



భారత వన్డే జట్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారంటూ జాతీయ మీడియాలో వార్తలు వస్తుండడం భారత క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. శ్రీలంక జట్టుతో జరగబోయే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ వహిస్తాడని వార్తలు వస్తున్నాయి. అలాగే గిల్ కు టీ20 వైస్ కెప్టెన్సీని కూడా అప్పగిస్తారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై ప్రస్తుత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మతో బీసీసీఐ చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.టెస్టు క్రికెట్‌లో రోహిత్ శర్మ ఫామ్ కోల్పోవడంతో అతని టెస్ట్ కెరీర్ ముగియడం అనివార్యమని అంతా భావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ప్రదర్శన తర్వాత ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ టెస్టుల నుంచి తప్పుకున్నాడు. కెప్టెన్‌గా రోహిత్ భారత్‌కు అనేక గొప్ప విజయాలను అందించినప్పటికీ బ్యాటర్‌గా టెస్టుల్లో అంత గొప్పగా రాణించలేకపోయాడు. 2027 ప్రపంచ కప్ ను దృష్టిలో ఉంచుకొని రోహిత్, కోహ్లీ వన్డేలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారు. వన్డేలలో రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నందున కెప్టెన్‌గా కొనసాగుతాడని అందరూ ఊహించారు.అయితే ఒక ప్రముఖ జర్నలిస్ట్ సోషల్ మీడియా వేదికపై చేసిన పోస్ట్ ప్రకారం.. టీమిండియా తదుపరి వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. టెస్టుల్లో టీమిండియా పగ్గాలు చేపట్టిన గిల్.. రోహిత్ నుంచి వన్డే సారథ్య బాధ్యతలను కూడా తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ పోస్ట్ సోషల్ మీడియా వేదికగా వైరల్ అయింది. దీనిపై ప్రస్తుతం నెట్టింట జోరుగా చర్చ జరుగుతోంది. దీనికి చాలా మంది మద్దతు తెలపగా.. మరికొందరు ఆశ్చర్యపోయారు.ఈ లోపు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగే వన్డే సిరీస్‌కు తిరిగి రావాల్సి ఉంది. కానీ బీసీసీఐ, బీసీబీ పరస్పర నిర్ణయంతో ఈ సిరీస్‌ను వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ఈ సీనియర్ ఆటగాళ్లు నవంబర్‌లో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు తిరిగి వన్డేలలో ఆడనున్నారు. ప్రపంచ కప్‌కు ముందు భారత్ కొన్ని వన్డేలు మాత్రమే ఆడనుంది. కాబట్టి ఈ స్టార్ ఆటగాళ్లు ఫిట్‌గా, ఫామ్‌లో ఉండటం వారికి పెద్ద సవాలుగా మారనుంది.

# 5 బంతుల్లో 5 వికెట్లు!




ఐర్లాండ్ ఆల్‌రౌండర్ కర్టిస్ కాంఫెర్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత అరుదైన ఫీట్ సాధించాడు. 5 బంతుల్లో 5 వికెట్లు తీసి.. పురుషుల క్రికెట్‌లో ఈ ఘనతను అందుకున్న తొలి ఆటగాడిగా నిలిచాడు. ఇంటర్ ప్రొవిన్షియల్ టీ20 ట్రోఫీలో మన్‌స్టర్ రైడ్స్‌కు ప్రాతినిథ్యం వహించిన కర్టిస్ కాంఫెర్.. గురువారం నార్త్ వెస్ట్ వారియర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. అయితే అతను ఒకే ఓవర్‌లో ఈ ప్రదర్శన చేయలేదు. కాంఫెర్ 12వ ఓవర్‌లో చివరి రెండు బంతులకు ప్రత్యర్థి బ్యాటర్లు అయిన విల్సన్, హ్యూమ్‌లను ఔట్ చేశాడు.తర్వాతి 14వ ఓవర్‌లో తొలి మూడు బంతుల్లో మెక్‌బ్రిన్, మిల్లర్, జోష్‌లను పెవిలియన్ చేర్చాడు. మొత్తం 2.3 ఓవర్లలో 16 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ప్రొఫెషనల్ క్రికెట్‌లో ఇప్పటి వరకు ఏ ఆటగాడు 5 బంతుల్లో 5 వికెట్లు తీయలేదు. మహిళా క్రికెట్‌లో మాత్రం 2024లో ఈగల్స్ ఉమెన్ జట్టుపై జింబాబ్వే ప్లేయర్ కెలిస్ ఎండోవు 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టింది.కర్టిస్ కాంఫెర్ అంతర్జాతీయ క్రికెట్‌లోనూ 4 బంతుల్లో 4 వికెట్లు తీసాడు. టీ20 ప్రపంచకప్ 2021లో నెదర్లాండ్స్‌పై అతను ఈ ఫీట్ సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 4 బంతుల్లో 4 వికెట్లు తీయడమే రికార్డ్‌గా ఉంది. 2007 వన్డే ప్రపంచకప్‌లో శ్రీలంక దిగ్గజం లసిత్ మలింగా తొలిసారి 4 బంతుల్లో 4 వికెట్లు తీసాడు. సౌతాఫ్రికాపై అతను ఈ ఫీట్ సాధించాడు. టీ20ల్లోనూ అతను న్యూజిలాండ్‌పై 2019లో ఈ ఘనతను అందుకున్నాడు. రెండు సార్లు ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా చరిత్రకెక్కాడు. 2019లో ఐర్లాండ్‌పై రషీద్ ఖాన్ ఈ ఫీట్ సాధించాడు. టీ20ల్లో ఈ రికార్డ్ సాధించి తొలి బౌలర్‌గా అతను నిలిచాడు. 2022లో ఇంగ్లండ్‌పై ఈ ఘనతను అందుకున్నాడు.

# అనుష్క నిజంగా గ్రేట్ భయ్యా..!



ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోయిన్స్ ఉన్నారు. అయితే వారి గురించి పెద్దగా మాట్లాడుకోవడానికి ఉండదు, కానీ కొందరు మాత్రం చాలా స్పెషల్‌గా ఉంటారు, వారి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. వారు ఎప్పటికప్పుడు తమ గొప్పతనం నిరూపించుకుంటూ, తమ మీద గౌరవం పెరిగే పనులు చేస్తూ ఉంటారు. వారు ఏం చేసినా చాలా హుందాగా ఉంటుంది, వారు ఏ సినిమాలో నటించినా ప్రశంసలు దక్కించుకుంటూ ఉంటారు. అలాంటి హీరోయిన్స్‌లో అనుష్క శెట్టి ఒకరు అనడంలో సందేహం లేదు. ఆమె ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అవుతుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టక ముందు యోగా గురువు భరత్ ఠాకూర్ వద్ద శిష్యురాలిగా చేసింది.ఆర్టిస్టిక్ యోగా స్థాపకుడు, ఆధునిక యోగాకు ఆధ్యుడిగా భరత్ ఠాకూర్‌కి పేరు ఉంది. అలాంటి వ్యక్తి వద్ద అనుష్క శిష్యురాలిగా చాలా కాలం చేసింది. అయితే సినిమాల్లో ఎంట్రీ ఇచ్చిన తర్వాత అనుష్క యోగాకు దూరంగా ఉంటు వచ్చింది. ఫిట్ నెస్ కోసం అప్పుడప్పుడు యోగా చేసేదేమో కానీ పూర్తి స్థాయిలో యోగాను మాత్రం పట్టించుకోలేదు. యోగాకు దూరం అయినా తన యోగా గురువు భరత్ ఠాకూర్‌కి మాత్రం ఆమె దూరం కాలేదు. తన గురువు పై ఎప్పటికప్పుడు గౌరవంను చూపిస్తూ వచ్చింది. తన గురువు పట్ల ఇప్పటికీ ఆమె గౌరవం చూపించడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా గురు పౌర్ణమి సందర్భంగా మరోసారి తన గురు భక్తిని అనుష్క కనబర్చింది.సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అనుష్క తన గురువు భరత్ ఠాకూర్‌ను గుర్తు చేసుకుంది. దండం పెట్టే ఈమోజీలను షేర్ చేయడంతో తనకు జీవితంలో ఎన్నో నేర్పిన గురువు అంటూ భరత్ ఠాకూర్‌ను గురించి చెప్పుకొచ్చింది. అంతే కాకుండా తన ఫ్యామిలీ మెంబర్స్ తనకు మద్దతుగా నిలవడం గురించి ప్రత్యేకంగా చెప్పుకొచ్చింది. తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలిచే భరత్ ఠాకూర్ అంటే తనకు ఎప్పటికీ గౌరవం అంటూ ఈ పోస్ట్ ద్వారా అనుష్క మరో సారి చెప్పకనే చెప్పింది. ముందు ముందు కూడా ఆయనపై గౌరవ మర్యాదలు కొనసాగుతాయని ఆమె చెప్పుకొచ్చింది. భరత్ ఠాకూర్ తెలుగు ప్రేక్షకులకు భూమిక భర్తగా సుపరిచితుడు.అనుష్క సినిమాల విషయానికి వస్తే మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి చాలా గ్యాప్ తీసుకుని బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలు చేస్తోంది. అందులో క్రిష్ దర్శకత్వంలో చేసిన ఘాటీ సినిమా విడుదలకు సిద్ధం అయింది. త్వరలోనే ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అనుష్క బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ అనుష్క మాత్రం సినిమాలను ఎక్కువ చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఆమె కోరినంత పారితోషికం ఇచ్చి లేడీ ఓరియంటెడ్ సినిమాలను చేసేందుకు నిర్మాతలు, దర్శకులు రెడీగా ఉన్నారు. కానీ అనుష్క మాత్రం రెగ్యులర్ సినిమాలు చేయకుండా ప్రత్యేకమైన సినిమాలు మాత్రమే చేసేందుకు ఆసక్తి చూపిస్తుంది. ఘాటీ సినిమాపై ఆమె ఫ్యాన్స్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి.


# ప్రభాస్.. ఇంతకంటే ఏం కావాలి!



పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ పెరిగిపోతుంది. దేశవ్యాప్తంగా ఫ్యాన్ బేస్ కలిగిన ఈ రెబల్ స్టార్ సినిమా ఎంపికలో హై లెవెల్ ను చూపిస్తూనే.. ప్రతిసారి కొత్తగా ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. బాహుబలి తర్వాత ప్రభాస్ ఫేమ్ మరో లెవెల్‌కి వెళ్లినా.. సినిమాల రిజల్ట్, లుక్స్ విషయంలో మాత్రం కొంత విమర్శలు ఎదురయ్యాయి. కానీ ఇప్పుడు అతడి తాజా లుక్ చూసిన అభిమానులు "ఇదే మన ప్రభాస్" అంటూ సంబరపడిపోతున్నారు. వరుసగా సాహో, రాధే శ్యామ్, ఆదిపురుష్ చిత్రాల్లో ప్రభాస్ లుక్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. సోషల్ మీడియాలో "ప్రభాస్ మొహంలో ఓల్డ్ ఛామ్ కనిపించట్లేదు", "వెయిట్ మించినట్టుంది" అంటూ ట్రోల్స్ కూడా చోటుచేసుకున్నాయి. ఈ లోపు సలార్ సినిమాలో మాత్రం కాస్త మెరుగైన రెస్పాన్స్ వచ్చి ఊపిరి పీల్చుకునేలా చేసింది. అయినా పర్ఫెక్ట్ స్టైల్, చక్కని హెయిర్‌కట్, క్లీన్ షేవ్ లాంటి లుక్స్ చూసే భాగ్యం దక్కలేదు.అయితే తాజాగా బాహుబలి రీయూనియన్ సందర్భంగా కనిపించిన ప్రభాస్ లుక్ మాత్రం ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది. షేవ్ చేసిన గడ్డం, స్టైలిష్ హెయిర్‌తో కనిపించిన ప్రభాస్.. " మన మిర్చి డేస్ ప్రభాస్" అంటూ కామెంట్లు తెచ్చుకున్నాడు. ఇక ట్రెండింగ్‌లో ఉన్న ఈ లుక్ ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. చాలా మంది ఫ్యాన్స్‌కు ఇది ఓ సర్‌ప్రైజ్‌లా మారింది.ఈ లుక్ ప్రస్తుత ఫౌజీ సినిమాలో ప్రభాస్ చేస్తున్న పాత్ర కోసమేనన్న టాక్ వినిపిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన లుక్‌కి తగినట్లుగానే ప్రభాస్ బాడీ లాంగ్వేజ్, స్టైల్ మార్చుకున్నట్టు తెలుస్తోంది. హను తన సినిమాల్లో హీరోలను చాలా స్టైలిష్‌గా, అందంగా చూపించే విషయంలో స్పెషలిస్టే. ఆయన గత సినిమాల్లోనూ అదే కనిపించింది.ఇక రాజాసాబ్ షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. ఒక పాట, కొన్ని సీన్లు మినహాయిస్తే షూటింగ్ పూర్తి చేసినట్టు సమాచారం. ఆ తర్వాత వంగా దర్శకత్వంలో రూపొందే స్పిరిట్ కోసం గడ్డం లుక్ ప్లాన్ చేస్తున్నారని సమాచారం. అయితే ఫౌజీ లుక్‌లో కనిపించిన ప్రభాస్‌ని చూసి "ఈ లుక్‌ను కంటిన్యూ చేయాలి" అనే డిమాండ్ ఫ్యాన్స్ నుంచి వస్తోంది. మొత్తానికి ప్రభాస్ లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్.. "ఇంతకంటే బెటర్ లుక్ మేమేమీ కోరం" అంటూ కామెంట్లు పెడుతున్నారు. గత ట్రోల్స్‌కి పూర్తిగా బదులిచ్చేలా ప్రభాస్ లుక్ మారిందన్న ఫీల్‌తో అభిమానులు ఆనందంగా ఉన్నారు.

# పెళ్లి చేసుకోవాలని లేదు, ఎందుకంటే..!

కమల్ హాసన్ కూతురుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన శృతి హాసన్ తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. కెరీర్ సాఫీగా సాగుతున్న సమయంలోనే శృతి హాసన్ ప్రేమ వైపు అడుగులు వేసింది. లండన్‌కి చెందిన నటుడు మైఖేల్ కోర్సెల్‌లో చాలా కాలం ప్రేమలో ఉంది. కానీ ఇద్దరి మధ్య కొన్ని విషయాల్లో వివాదాలు తలెత్తడంతో విడి పోయారు. ఇండియాకు పలు సార్లు మైఖేల్ ను తీసుకు వచ్చిన శృతి హాసన్, అతడిని తన తండ్రి కమల్ హాసన్‌కి కూడా పరిచయం చేసింది. ఇద్దరూ కలిసి జీవితం పంచుకోవడం సాధ్యం కాదని భావించి విడి పోయారు. ప్రేమ విషయంలో శృతి హాసన్ చాలా బోల్డ్‌గా ఉంటుంది. తన ప్రేమ విషయాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా చెబుతూనే ఉంది.మైఖేల్ తో బ్రేకప్ తర్వాత శంతను



హజారికాతో ప్రేమలో పడిన శృతి హాసన్ పెళ్లి వరకు వెళ్లాలి అనుకుంది. 2020లో మొదలైన వీరి ప్రేమ వ్యవహారం 2024 వరకు కొనసాగింది. కొన్ని కారణాల వల్ల ఇద్దరూ విడిపోయారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు సహజీవనం సాగించిన వీరిద్దరు పెళ్లి చేసుకోవాలని అనుకున్నా కూడా సాధ్యం కాలేదు. అందుకే ప్రేమ, పెళ్లి విషయంలో శృతి హాసన్ చాలా అసహనంగా ఉన్నట్లు తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు చూస్తే అర్థం అవుతుంది. ఇటీవల ఒక చిట్ చాట్‌లో శృతి హాసన్ మాట్లాడుతూ వివాహం చేసుకోవాలంటే ఇరువురిలోనూ నిబద్ధత, విధేయతలు ఉండాలి. కానీ ఒకరిలో మాత్రం అది ఉంటే కలిసి జీవితం ముందుకు సాగడం కష్టం అవుతుందని అంది.ప్రస్తుతం తాను ఒంటరి జీవితంలో ఉన్నాను, ఒంటరితనం నాకు కొత్తేం కాదు, నా జీవితంలో ఎక్కువ సంవత్సరాలు ఒంటరిగానే ఉన్నాను. జీవితంలో చాలా విషయాలను ఒంటరిగా ఉన్నప్పుడు మాత్రమే నేర్చుకున్నాను. కనుక ఒంటరితనం ను ఇబ్బందిగా ఫీల్ కాను అంది. అంతే కాకుండా ఒంటరిగా ఉండటం అనేది తప్పేం కాదని కూడా శృతి హాసన్ చెప్పుకొచ్చింది. పెళ్లి చేసుకోవాలని ప్రస్తుతానికి లేదని, పెళ్లి చేసుకుంటే తల్లిగా బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. సింగిల్ మదర్‌కి ఉండే కష్టాలు నాకు తెలుసు. అందుకే పెళ్లి చేసుకుని, ఏవో కారణాల వల్ల విడి పోయి సింగిల్ మదర్‌గా ఇబ్బందులు పడటం నా వల్ల కాదని శృతి హాసన్ చెప్పుకొచ్చింది.ఇప్పటికే రెండు సార్లు ప్రేమ విఫలం అయిన కారణంగా శృతి హాసన్ పెళ్లి విషయంలోనూ అదే జరుగుతుందేమో అనే ఆందోళన పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అందుకే పెళ్లి అంటే అవసరమా అన్నట్లుగా ఆమె భావిస్తుంది. పెళ్లి చేసుకున్న వారు ఎంతో మంది సంతోషంగా పిల్లలతో జీవితాన్ని సాగిస్తున్నారు. కొందరు విడి పోవడంతో పిల్లలు సింగిల్ పేరెంట్ చైల్డ్‌లుగా మిగులుతున్నారు. వారిని చూసిన సమయంలో శృతి హాసన్‌కి పెళ్లి పై ఆసక్తి తగ్గుతూ ఉన్నట్లు తెలుస్తోంది. శృతి హాసన్ తల్లి తండ్రి చిన్నతనంలోనే విడాకులు తీసుకున్నారు. అందుకే సింగిల్ పేరెంట్‌గా ఉండటం చాలా రిస్క్ అని, చాలా కష్టం అని శృతి హాసన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పెళ్లిపై నమ్మకం ఉందని మాత్రం శృతి హాసన్ అంటుంది. భవిష్యత్తులో పెళ్లి చేసుకుంటుందా లేదా అనేది తెలియాల్సి ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM